నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
20 జనవరి 2026



అల్ఫోర్స్ విద్యార్థినిలకు జిల్లా సెషన్స్ కోర్టులో

## అవగాహన కార్యక్రమం

**కరీంనగర్, జనవరి 19(నినాదం)**

కరీంనగర్ జిల్లా వావిలపల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ ఈ టెక్నో పాఠశాల 8వ తరగతి విద్యార్థినులు న్యాయవ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు భాగంగా జిల్లా సెషన్స్ కోర్టును ఫీల్డ్ ట్రిప్‌గా సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వాణి మేడం నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి , వెంకట సత్య రాజు కిరణ్ విద్యార్థినులకు కోర్టు విధానాలు, న్యాయ ప్రక్రియలు, కేసుల విచారణ విధానం, న్యాయస్థానాల ప్రాముఖ్యత వంటి అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు.విద్యార్థినులు అడిగిన వివిధ ప్రశ్నలకు న్యాయమూర్తి గారు ఓర్పుతో సమాధానాలు ఇవ్వడంతో పాటు, చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని, న్యాయవ్యవస్థలో పౌరుల పాత్రను స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో చట్టంపట్ల గౌరవం, న్యాయస్ఫూర్తి, బాధ్యతాభావాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కోర్టు సందర్శన కార్యక్రమం విద్యార్థినులకు విద్యాపరంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞానాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.



## నూతన తహసీల్దార్ కలిసిన కాంగ్రెస్ నాయకులు గుర్రం మల్లయ్య

**దమ్మపేట, జనవరి 19(నినాదం):**

మండలంలో ఇటీవల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామ్ నరేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, చిన్నగొల్లగూడెం యాదవ సంఘం అధ్యక్షులు గుర్రం మల్లయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ నరేష్ యాదవ్ దమ్మపేట మండలానికి రావడం సంతోషకరమని, ఆయన సారథ్యంలో భూ సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మచ్చల నాగరాజు, మచ్చల పండు పాల్గొన్నారు.



రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**శ్రీరాములు అందెల**

**ముఖ్య నాయకుల సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల కన్వీనర్, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల**

**మహేశ్వరం జనవరి 19 (నినాదం)**

మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ లో గల బడంగ్‌పేట్, నాదర్గుల్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని తెలిపారు. గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ....పార్టీకి బలంగా నిలవాలని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దుకై పల్లెబాట

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి**

**చేవెళ్ల జనవరి 19 (నినాదం):**



వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలంటూ డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నేటి నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు పల్లెబాట కార్యక్రమం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేవెళ్ల మండలంలో ఆలూరు ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పునరుద్ధరించాలని ఆలూరు గ్రామం నుంచి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పల్లె బాట పట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పామేన భీం భరత్ హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగవుతుంది

**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటాం**

**విబి జి రామ్ జి అనే పేరు కాంగ్రెస్ ను కలవరపెడుతోంది: మెదక్ ఎంపీ రఘు నందన్ రావు**

*సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మోదీ ప్రధానమంత్రి గా 12ఏండ్లు పూర్తి అవుతుందన్నారు మోదీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు చెందాలని కొత్త చట్టాలు తెచ్చారు అన్నారు.*

*- సిద్దిపేట,జనవరి19 (నినాదం)*




మోడీ కొత్త చట్టాలు తెస్తే కాంగ్రెస్ రాజకీయాల కోసం అడ్డు చెబుతుంది, అందుకే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగు అవుతుందన్నారు. మోడీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 100రోజులు ఉన్న పని దినాలను 125కి మోదీ పెంచారు.దానికి కాంగ్రెస్ నాయకులకు ఏం నష్టం వస్తుందో చెప్పాలి అని విమర్శించారు.విబి జి రామ్ జి అనే పేరు కాంగ్రెస్ ను కలవరపెడుతోంది. అన్నారుసమాజ మార్పు కోసం వి బి జి రామ్ జి పేరు పెట్టామన్నారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల లో ఒక్క మున్సిపాలిటీ కి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో చెప్పాలి. అని ప్రశ్నించారు.మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం 15ఫైనాన్స్ కింద నిధులు ఇచ్చింది. అన్నారురానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే లక్ష్యం

**సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్**



**చింతపల్లి, జనవరి19(నినాదం)**

గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన పాలకమండలి సమావేశంలో మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, పారదర్శక పాలన వంటి ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నట్లు ఆమె చెప్పారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. వార్డు సభ్యులంతా సమిష్టిగా కృషిచేసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కలిసి పని చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, రెహానా బేగం సిద్దిక్ బాబ,వార్డ్ సభ్యులు, కార్యదర్శి మురళీమోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ కు

## పెరుగుతున్న మద్దతు

**కాంగ్రెస్‌లో చేరిన ఒగ్గు రమేష్**

**కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్**

**జమ్మికుంట, జనవరి 19 (నినాదం)**

మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ లోకి వలసల జోరు పెరుగుతుంది. తాజాగా జమ్మికుంట పట్టణానికి చెందిన ఒగ్గు రమేష్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ హుజూరాబాద్ లో ప్రణవ్ బాగా పనిచేస్తున్నారని వారి పనితీరు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా

## బొమ్మిశెట్టి రమేష్

**భీమదేవరపల్లి జనవరి 19 (నినాదం):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం వడ్డెర సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు వడ్డెర సంఘం మండల శాఖ ఎన్నిక చేపట్టారు. వడ్డెర సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా బొమ్మిశెట్టి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధి, కుల ఐక్యత, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వడ్డెర సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**శాసనసభ్యులు కాలే యాదయ్య**






**చేవెళ్ల జనవరి 19 (నినాదం):-**

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్ మొయినాబాద్ మండలాలకు సంబంధించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై పరికరాలను శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మసూద్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతును రాజుగా చూడాలని కోరారు. రైతులందరూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం రైతులకు ప్రొసీడింగ్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## చేవెళ్ళలో కాంగ్రెస్, బీజేపీకి షాక్

**బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు..**

**శాలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి..**

**చేవెళ్ల జనవరి 19 (నినాదం):**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ ఎస్ పార్టీ మరింత బలోపేతమైంది. సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేవెళ్ళ మున్సిపల్ లో అట్లాస్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన కీలక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేవెళ్ల మున్సిపాలిటీ 9వ వార్డు (దామరిగిద్ద): బీజేపీ సీనియర్ నాయకులు మిట్ట లత వెంకటరంగారెడ్డి,11వ వార్డు ఇబ్రహీంపల్లి: కాంగ్రెస్ పార్టీకి చెందిన మొహమ్మద్ ఖలీద్, మొహమ్మద్ షాహిద్, మొహమ్మద్ సలీం, మొహమ్మద్ నహీద్, మొహమ్మద్ ఫర్హాన్,మొహమ్మద్ నహీం,ఆసిఫ్, కైసర్, 13వ వార్డు (కేసరం) బీజేపీ నాయకుడు విజయ్బా,జేపీ, కాంగ్రెస్,నాయకులు ముఖ్య కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారికి సబితా ఇంద్రారెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ: మాజీ"ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో బలంగా నాటుకున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయలని అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ జెండాతోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుంది," అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్**

**మహేశ్వరం, జనవరి 19 ( నినాదం)**

గ్రామాల పట్టణ అన్ని వర్గాల ప్రజల సర్వతోముఖాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీ నాయకులు సీనియర్ నేత కెఎల్ఆర్ స్పష్టం చేశారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. జిహెచ్ఎంసి, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధం ఉండాలని యువత క్లస్టర్ వారీగా ప్రతిరోజు సమావేశంలో లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మరో మూడేళ్లు పాటు గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, విద్యా–వైద్య సౌకర్యాల విస్తరణలో కాంగ్రెస్ పాలనలోనే గణనీయమైన పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే విధానాలు, పేదల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**కార్మిక-రైతు వ్యతిరేక చట్టాలపై సీఐటీయూ నిరసన**

**ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: జే. వెంకటేష్**

**మహేశ్వరం జనవరి 19 (నినాదం)**




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ చట్టాలు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం కలిగించేవేనని వాటిని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పేరుతో హామీలు ఇస్తూనే కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు అప్పగించే విధానాలు అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ల అమలుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికుల హక్కులను కాలరాసినట్లేనని అన్నారు. వేతనాల కోడ్–2019 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వకుండానే యాజమాన్యాలకు తక్కువ జీతాలతో పనులు చేయించుకునే వెసులుబాటు కల్పించారని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కార్మికులు కనీస వేతనాల కోసం ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్–2020, వృత్తి భద్రత–ఆరోగ్యం–పని పరిస్థితుల కోడ్‌ల వల్ల గతంలో 100 మంది కార్మికులు ఉన్న పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి అవసరమైతే, ఇప్పుడు ఆ పరిమితిని 300కు పెంచారని విమర్శించారు. దీంతో 300 మందిలోపు కార్మికులు పనిచేసే సంస్థలపై ప్రభుత్వ బాధ్యత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. వామపక్షాల పోరాటాల ఫలితంగానే 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని గుర్తు చేస్తూ, అలాంటి ప్రజానుకూల చట్టాలను బలహీన పరిచే ప్రయత్నాలను కార్మిక వర్గం ఏనాడూ అంగీకరించదని స్పష్టం చేశారు. సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, జాతీయ విత్తన బిల్లు పూర్తిగా కార్పొరేట్ అనుకూలమైందని, రాజ్యాంగ రీత్యా విత్తనాలు రాష్ట్రాల పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం–2025 ద్వారా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీపై కేంద్రం పూర్తి నియంత్రణ సాధిస్తుందని, దీనివల్ల విద్యుత్ ఛార్జీలు పెరిగి రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ఈ ప్రజావ్యతిరేక చట్టాలన్నింటికీ వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యావత్తు ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మీనా, కిషన్, కోటయ్య, జంగయ్య, కృష్ణ, నారాయణ, బాలు నాయక్, వెంకటేష్, గులాం నజీర్, మహబూబ్ అలీ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
20 జనవరి 2026



## గ్రామీణ జానపద కళలకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రోత్సాహం

**కళాకారులకు భరోసా.. సంస్కృతికి సంరక్షణ గ్రామీణ జానపద కళలు**

**మహేశ్వరం, జనవరి 19 ( నినాదం)**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని, వాటి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజక వర్గంలో ఆమనగల్ మండలం సింగంయా పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం బయలు నాటకం నిర్వాహనకు రూ. 25,000 ఆర్థిక సహకార అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డప్పు, బుర్రకథ, ఒగ్గు కథ, కోలాటం, లంబాడీ నృత్యం వంటి జానపద కళలు తరతరాలుగా ప్రజలను చైతన్యపరుస్తూ వస్తున్నాయని అయినా గుర్తు చేశారు. ఆధునికత పేరుతో గ్రామీణ కళలు కనుమరుగవకుండా యువత వాటిని ఆదరించి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జానపద కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కళాకారులకు వేదికలు కల్పించడం ద్వారా వారి ప్రతిభను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంప్రదాయ వేషధారణ, జానపద గీతాలు, నృత్యాలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, జానపద కళాకారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ జానపద కళలకు ఎమ్మెల్యే అందిస్తున్న ప్రోత్సాహం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ గ్రామస్తులు సత్తయ్య విష్ణు స్కైలాబ్ వెంకటయ్య మల్లయ్య లక్ష్మయ్య జంగయ్య యాదయ్య రాములు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకం

**అధ్యక్షులు దండు సురేందర్**

**చేవెళ్ల జనవరి 19 (నినాదం):**

చత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని అధ్యక్షుడు దండు సురేందర్ అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని బస్తేపూర్ గ్రామంలో సోమవారం చత్రపతి శివాజీ నూతన కమిటీ ఏర్పాటు ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని బస్తాపూర్ గ్రామ చత్రపతి శివాజీ కమిటీ అధ్యక్షుడు దండు సురేందర్ మాట్లాడుతూ... రాణా చత్రపతి శివాజీ పోరాటయోధుడు శివాజీని ఆదర్శంగా తీసుకొని యువకులంతా ఏకమై ధర్మంపై ముందడుగు వేయాలని కోరారు. శివాజీ యొక్క జీవిత చరిత్ర దేశానికి ఆదర్శంగా నిలిచింది. రాబోయే రోజులలో శివాజీ యొక్క ఉనికిని ప్రతి ఒక్కరికి చాటు చెబుదామని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఉపాధ్యక్షులు బేగరి వంశీ ప్రసాద్,జనరల్ సెక్రెటరీ బేగారి నవీన్ కుమార్, మనీష్, వంశి రాజ్, వడ్డే చిట్టిబాబు, బస్తేపూర్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## గోసంగి సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా రవి, శ్యామ్

**భీమదేవరపల్లి జనవరి 19 (నినాదం);**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో మండల కేంద్ర గ్రామమైన భీమదేవరపల్లి లో సోమవారం రోజు గోసంగి కుల సంక్షేమ సంఘం కన్వీనర్ చుంచు మల్లయ్య, జిల్లా నాయకులు చుంచు వెంకటేష్ ల ఆధ్వర్యంలో కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా బొల్లంపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి శ్యామ్ ను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా బొల్లంపల్లి కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి మనోహర్, టప్పకనారాజా కిషన్, కోశాధికారిగా గొల్లపల్లి రాజ్ కుమార్ లను ఎన్నుకున్నారు నూతన కార్యవర్గంలో 12 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం గోసంగి సంక్షేమానికి పాటుపడతామని తమను ఎన్నుకున్న జిల్లా రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వడ్డీ లేని రుణాల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**



**కల్వకుర్తి, జనవరి 19 (నినాదం) :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.1.5 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మహిళా సంఘాల సభ్యులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమం, భద్రత, స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యమైన మహాలక్ష్మి పథకంతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తూ, మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. ఈ పథకాల ద్వారా మహిళల్లో నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. మహిళలు తమ సామర్థ్యాన్ని వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు కీలకం కానున్నారని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పట్టణంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, చంద్రకాంత్ రెడ్డి, ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 19 (నినాదం):**

**కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కల్వకుర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.**

బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని 19వ వార్డుకు చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సోఫి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఏజాస్, సతీష్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు జమ్ముల శ్రీకాంత్, నిజాం, పార్టీ లో చేరిన వారు అబ్దుల్ అలీం, సయ్యద్ తాయూబ్, అబ్దుల్ ఖయ్యుమ్, మాసుమ్,ఖాజా పాషా, గేసు,అబేద్, శ్రీనివాస్, నసీర్,అలీమ్, రషీద్, అన్వార్,జుబేర్, జాయిన్, శన్ను,తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి



**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.**

**ఫైన్ భయంతో హెల్మెంట్ ధరించడం కాదు, భవిష్యత్తు కోసం ధరించండి.**

**డిసిపి యోగేష్ గౌతమ్.**

**చేవెళ్ల జనవరి 19 (నినాదం ):-**

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, హెల్మెట్ ధరించడం వాహనదారుని బాధ్యత అని శాసనసభ్యులు కాలే యాదయ్య డిసిపి యోగేష్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో ని షాబాద్ నుండి ఫ్యూచర్ సిటీ చేవెళ్ల పోలీసులు ఆధ్వర్యంలో, అరైవ్ అలీవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య డీసీపీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు.ముందుగా వాహనదారులకు తెలంగాణ పంచాయతీ చాంబర్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా సొంతంగా 50 హెల్మెట్లను కొనుగోలు చేసి ఎమ్మెల్యే డీసీపీ గార్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారు హెల్మెట్ ధరించి వాహనాలను నడిపి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వహనాలు నడపాలని, వాహనాల దారులు నిర్లక్ష్యంగా వాహనాలు ఒక్క క్షణం నిర్లక్ష్యం... జీవితాంతం బాధను మొగులుస్తుందని అన్నారు.ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అత్యంత ప్రమాదమని, అన్నారు.



ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు ప్రాణాలతో చేసే ప్రమాదకర ఆట. హెల్మెట్ పెట్టుకోవడం ఫైన్ భయంతో కాదు, మీ కుటుంబం కోసం, మీ భవిష్యత్తు కోసం. మీరు ఇంటి నుంచి బయటకు వెళ్తే తల్లిదండ్రులు, భార్యభర్తలు, పిల్లలు "సురక్షితంగా తిరిగి రావాలని కోరుకుంటారు. ఆ నమ్మకానికి హెల్మెట్ గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషన్, సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సిఐ ఉపేందర్ పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులు, మాజీ పిఎసిఎస్ దేవర వెంకటరెడ్డి ప్రతాపరెడ్డి ఆగి రెడ్డి ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్ సీనియర్ నాయకులు వాహనదారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహం

**పెచ్చులు ఊడిపడుతున్న పట్టించుకోని అధికారులు**

**చేవెళ్ల జనవరి 19 (నినాదం):**

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న హాస్టళ్ల నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పేద విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. దానికి నిదర్శనంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం సమస్యల సుడిలో కొట్టుమిట్టాడుతుం వసతి గృహంలో ఉండే విద్యార్థుల పరిస్థితి నయంగా మారిందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటన పట్ల వారిని వివరణ కోరగా.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ వసతి గృహాన్ని సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సం దర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల. చందు మాట్లాడుతూ.. ఈ వసతి గృహంలో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. అలాగే వసతి గృహంలో బోరు పనిచేయ డం లేదని, నీటి సమస్య కూడా ఉందని తెలిపారు. ఈ సమస్యలను విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. కావున



జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఈ వసతి గృహ భవనాన్ని సందర్శించి నూతన భవనం మంజూరు చేయాలని లేదా మరమ్మత్తులు చేయాలని కోరారు. అదే విధంగా నీటి సమస్య పరిష్కారం చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు హిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్. ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాలకు రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

**ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన పరుస శ్రీనివాస్ యాదవ్**

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం)**

జనవరి 23 నుండి గాజులరామారంలో వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివస్తారని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా రహదారులకు మరమ్మతులు చేపట్టాలని సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గాజులరామారం డివిజన్ లో అవసరమైన చోట సిసి రోడ్లు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన మెట్కాని గూడ, మారుతి నగర్ కాలనీవాసులతో



కలిసి పిఎసిఎస్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్, శంకర్, మల్లేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరంలో పాల్గొన్న డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. జీడిమెట్ల హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ లో అపోలో ఫార్మసీ వాళ్ళు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో పాలొన్న మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్. ప్రజలందరికీ ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించినందుకు అపోలో ఫార్మసీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. వైద్య పరీక్షల ద్వారానే మనుషుల ఒంట్లో ఉన్న అనారోగ్యాలు బయటపడతాయని ఇలాంటి పరీక్షలు అందరూ నిర్వహించుకొని తమ తమ ఆరోగ్యానికి తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని, అందరూ ముందుకు వచ్చి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఆచార్యులు, ఉపాధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీ ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

**నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య.. కార్యదర్శి చెంచు రామయ్య**

**రాజేంద్రనగర్ జనవరి 19 నినాదం**

కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం ఇచ్చిన ఉద్యోగం నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ నాన్ టీచింగ్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య, కార్యదర్శి చెంచు రామయ్య,తీవ్రంగాఖండించారు.కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను భంగం కలిగించేందుకు తీవ్రంగా మండిపడ్డారు. గత 12 సంవత్సరాలుగా ఒక్క నియామకం కూడా జరగని పరిస్థితుల్లో, డాక్టర్ దండ రాజిరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి 79 అసిస్టెంట్ ప్రొఫెసర్ 17 ప్రొఫెసర్ 44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామ కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు. అధ్యాపక పోస్టులను తీసుకువచ్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి బలమైన పునాది వేశారని స్పష్టం చేశారు.అలాంటిది నోటిఫికేషన్ జీర్ణించుకోలేక,స్వార్థ ప్రయోజనాలతో కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ యూనివర్సిటీ గౌరవాన్ని



దెబ్బతీయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని,పేర్కొన్నారు.పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్నే వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా వారు తీవ్రంగా మండిపడుతున్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన సమయంలో యువ శాస్త్రవేత్తల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడం మన్నించరాని నేరమని స్పష్టం చేశారు.విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధిని అడ్డుకునే ఈ రకమైన నీచ కుట్రలను తక్షణమే నిలిపివేయాలని,కోరారు.లేనిపక్షంలో సంబంధితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నాన్‌టీచింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.బోర్డు సభ్యులు వైస్ ప్రెసిడెంట్ కే.రాజేశ్వరి,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ. అపర్ణ,కోశాధికారి ఎస్.రాజు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వాస్తవ వార్తా కథనాలు ప్రచురించడం నినాదం నైజం

**నినాదం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కొలను హనుమంత రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్"ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ వార్తా కథనాలను ప్రచురించడం నినాదం పత్రిక నైజం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యతాయుతమైన పాత్రను మీడియా నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని, నినాదం దినపత్రిక ప్రజల గొంతుకగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నినాదం దినపత్రిక దినదిన అభివృద్ధి సాధించి పెద్ద పత్రికల సరసన నిలువాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంజీవ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, చందు ముదిరాజ్, రాజు చారి, గోగికర్ కరణ్, శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

20 జనవరి 2026


## ఉపాధిహామీ కొత్త చట్టం పేదలపై జరిగిన దాడి



**నూతనకల్,జనవరి 19(నినాదం):** కేంద్రం ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం లో మార్పులు లేకుండా యధావిధిగా కొనసాగిస్తూ 200 రోజులకు పని తినాలని పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర కమిటీ పిలుపుమేరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన జీప్ యాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది.ఆ యాత్రలో పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్,విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రాంజి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్(గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు.ఈనాటి కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి,రాంబాబు,వెంకన్న,శ్రీను, అంజ పెల్లి లక్ష్మయ్య,ముత్యం, కృష్ణారెడ్డి,జనార్దన్ రెడ్డి,సుదర్శన్, శ్యాంసుందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, జనవరి 19(నినాదం):** నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ ను దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం గండుగులపల్లి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## తహసీల్దార్ రామ్ నరేష్ యాదవ్‌ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు



**దమ్మపేట, జనవరి 19(నినాదం):** ఇటీవల దమ్మపేట మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రామ్ నరేష్ యాదవ్ ను యాదవ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ సమర్థుడైన అధికారిగా పేరున్న రామ్ నరేష్ యాదవ్ దమ్మపేట మండలానికి రావడం సంతోషకరమని, వారి హయాంలో భూ సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి మరియు పరిపాలన పరంగా అధికారులకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. తమను కలిసిన నాయకులకు తహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ, నిబంధనల ప్రకారం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు జోనుబోయిన శ్రీను, మాజీ జడ్పీటీసీ దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు యారగొర్ల రాధాకృష్ణ, రాసురి వేణు, నూనె శ్రీనివాసయాదవ్, సాయిల నర్సి, లాయర్ భవాని కృష్ణ యాదవ్, తాళ్ళ శంకర్ యాదవ్, పాకనాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు తప్పని తిప్పలు

### డిస్ప్లే బోర్డు పెట్టకపోవడంతో

### ప్రయాణికుల ఇబ్బందులు



**జమ్మికుంట, జనవరి 19 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ లో సోమవారం ఉదయం వచ్చే భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ 17234 నెంబర్ గల ట్రైన్ డిస్ప్లే బోర్డు ప్రకటించకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడడంతో పాటు చాలావరకు రైలు ఎక్కలేదు. అర్ధరాత్రి వచ్చిన 12722 దక్షన్ ఎక్స్ప్రెస్ కు సంబంధించిన డిస్ప్లే బోర్డును అదేవిధంగా ప్లే చేయడంతో చాలామంది అర్థం కాక స్టేషన్లోనే ఉండిపోయారు. పండుగకు వచ్చిన ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో స్టేషన్కు తరలిరాగా దక్షిణ ఎక్స్ప్రెస్ డిస్ప్లేనే అదేవిధంగా ఉంచడంతో చాలామంది ఆ ఎక్స్ప్రెసే వస్తుందని భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ ఎక్కలేదు. ఈ విషయంపై చాలామంది ప్రయాణికులు స్టేషన్ మాస్టర్ను అడిగేందుకు వెళ్లగా సిబ్బంది ఎవరూ లేకపోవడంతో టికెట్లు ఇచ్చే అధికారి ని నిలదీయడంతో తాను పట్టించుకోకుండా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలువురు సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తాము ఎక్కాల్సిన ట్రైన్ ఎక్కకుండా ఇబ్బంది పడాల్సి వచ్చిందని ఇంత నిర్లక్ష్యం పనికిరాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైల్వే స్టేషన్ లో అర కోరా సౌకర్యాలు ఉన్నాయని ప్లాట్ఫామ్ మారాలంటే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఒకటే దిక్కు అని కనీసం లిఫ్ట్ పెట్టే పరిస్థితి లేదని అధికారులు రాజకీయ నాయకులు ఇప్పటికైనా స్పందించి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని పలువురు ప్రయాణికులు కోరారు.

# రోడ్డు భద్రతపై పెయింటింగ్ పోటీలు

### రహదారి భద్రత నియమాలు పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణు



**జమ్మికుంట, జనవరి 19 (నినాదం):** జమ్మికుంట పట్టణం లోని సెయింట్ థామస్ స్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ రవాణా అధికారి కంచి వేణు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రోడ్డు భద్రతపై డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలు విద్యార్థులలో అవగాహన పెంచడానికి, నియమాలపై చైతన్యం తీసుకురావడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్/సీట్?బెల్ట్ ధరించడం, మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను డ్రాయింగ్ పెయింటింగ్ రూపంలో అవగాహన పెంచు కుంటారని అన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమైన అంశాలు ట్రాఫిక్ నియమాలు ఎరుపు లైట్ వద్ద ఆగడం, వేగ పరిమితులు పాటించడం, పాదచారులు నడిచే మార్గాలు (జీబ్రా క్రాసింగ్) వాడటం.భద్రతా పరికరాలు ద్విచక్ర వాహనాలకు హెల్మెట్, కార్లకు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించడం గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మద్యం, మొబైల్ వాడకం: మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం ప్రమాదకరమని అన్నారు. వ్యవస్థీకృత రవాణా: ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ కూడదని, సరైన స్థలంలో పార్కింగ్ చేయాలని అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు విద్యార్థులు, ప్రజలు బాధ్యత వహించాలని, సురక్షితమైన రోడ్లను నిర్మించాలని ప్రోత్సహించడం. పోటీల ఉద్దేశ్యం అని తెలిపారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన రోడ్ యూజర్లుగా తయారు చేయడం.భవిష్యత్తు తరానికి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలుసుకునేలా వారిని ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్ థామస్ ప్రిన్సిపల్ శరణ్ రెడ్డి కరస్పాండెంట్ సీనియర్ జోసెఫ్ మేరీ హేమంత్ రెడ్డి పరీక్ష ఇంచార్జి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు...
- చెక్కులు పంపిణీ చేసిన నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్..



**జమ్మికుంట, జనవరి 19 (నినాదం):** మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని వారు ఆర్థికంగా పరిపుష్ఠితి చెందుతేనే కుటుంబం తద్వారా రాష్ట్రం బాగుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823/- రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బీపీఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని,ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని,ప్రతి పేదవాడికి కడుపునిండా సన్న బియ్యం అందజేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని,త్వరలోనే హుజురాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతామని,పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య,మున్సిపల్ అధికారులు,మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి,మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన

# ఇద్దరు మాజీ కార్పొరేటర్లు

- మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి రాజేందర్ రావు



**కరీంనగర్, జనవరి 19(నినాదం):** మున్సిపల్ ఎన్నికల వేళ బీఆరచవతీతీచస్ కు భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆరచవతీతీచస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదదిమురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజనీ, రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదాదిమురళి పెద్దపెల్లి రజిని రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆరచవతీతీచస్ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నదని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామారూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజేందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే..

# ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జనవరి (నినాదం):** ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి, వారందరిని ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే లక్ష్యంగా పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డీఎంసీ శ్రీవాణిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలన్నీ సభ్యులందరూ సమిష్టిగా ఉండి రెగ్యులర్గా సమావేశాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వ క పఅభివృద్ధి కార్యక్రమాలు, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, హరితహారం అనేక కార్యక్రమాల్లో మహిళ యొక్క పాత్ర చాలాకీలకమైందన్నారు. మహిళలు అందరూ కేవలం బ్యాంక్ రుణాలు, ప్రభుత్వం అందించే ఇతర కార్యక్రమాలలో, జమ్మికుంట పట్టణం యొక్క అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. 691 సంఘాలకు సుమారుగా 7287 మంది సంఘ సభ్యులు ఉన్నారంటే పట్టణంలో ఉన్న గృహాల సంఖ్యలో దాదాపు 80% సభ్యులు మన మున్సిపాలిటీలో యొక్క సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. మున్సిపాలిటిలలో రాష్ట్రస్థాయిలో గాని జాతీయస్థాయిలో గాని అవార్డులు వచ్చాయంటే కేవలం మహిళా సంఘాల సభ్యుల యొక్క సహకారం వల్లనేని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి. స్వర్ణరేఖ, లావణ్య, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు అర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువ న్యాయవాదిని సత్కారించిన బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం

### విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

### పలువురు బిఆర్ఎస్ నాయకులకు పరామర్శ





**దమ్మపేట, జనవరి 19(నినాదం):** అశ్వరావుపేట నియోజకవర్గంలోని తిరుమలకుంట గ్రామంలో ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో విజయం సాధించిన కొనకళ్ల అంకితను బిఆరచవతీతీచస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం సోమవారం వారి నివాసానికెళ్లి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామానికీ చెంధిన అంకిత ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్రమంలో అంకిత తల్లిదండ్రులు కొనకళ్ల శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులను సత్కరించారు. అనంతరం అశ్వరావుపేట మండలం బిఆరచవతీతీచస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో తిరుమలకుంటకు గ్రామ పంచాయితీ నుండి బిఆరచవతీతీచస్ పార్టీ సర్పంచ్ అభ్యర్ధి గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన మాడి ముత్యాలరావు ఇంటికి వెళ్లి ఓటమికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాజకియాల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ చెన్నారావు, జుజ్జూరి సత్యనారాయణ, యువజన నాయకులు పానుగంటి చెన్నారావు, దాసరి రాజా, సిరి బత్తుల శ్రీనివాసరావు, కోర్సా జోగారావు, పోతురాజు, మోడియం పుల్లయ్య, కుర్సం వెంకటేష్, అశ్వరావుపేట నియోజకవర్గం యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్

### ప్రణవ్ నాయకత్వంలో

### కాంగ్రెస్ మరింత బలపడుతుంది

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### ప్రణవ్ సారధ్యంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### కాంగ్రెస్ నేత డాక్టర్ సురంజన్..



**జమ్మికుంట, జనవరి 19 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 20 జనవరి 2026

## కాపర్ వైర్ దొంగ అరెస్ట్




**గోదావరిఖని, జనవరి 19 (నినాదం) :**
ఎన్టిపిసి, అంతర్గాం, కమాన్‌పూర్, గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి వైర్లు దొంగతనం చేస్తున్న పాత నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన గుర్రాల చంటి అనే వ్యక్తి ఇదే తరహా నేరాలకు సంబంధించి ఇప్పటికే 10 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతడిని ఎన్టిపిసి ఎసచవతీతీచ ఉదయ్ కిరణ్ అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుంచి సుమారు 100 కేజీల కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్?కు తరలించారు. ఈ అరెస్టులో కీలకంగా పనిచేసిన ఎన్టిపిసి ఎసచవతీతీచ ఉదయ్ కిరణ్ పాటు కానిస్టేబుళ్లు జగ్గు శ్రీను, అంజి, రమేష్‌లను ఉన్నతాధికారులు అభినందించి వారి సేవలను ప్రశంసించారు.

## నాటు సారా కాస్తే కఠిన చర్యలు

### -ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి, జనవరి 19 (నినాదం) :**
కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నాటుసారా కాస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆటోలో వెల్దండ మండలం రాచూర్ తండకు చెందిన వర్త్యావత్ శంకర్ నాటు సారా కాసేందుకు అవసరమైన ముడి సరుకులు 20 బస్తాల నల్ల బెల్లం, 600 కేజీల పట్టిక, ఆటోలో తరలిస్తుండగా ఆటోను పట్టుకొని వాటిని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా అక్రమంగా తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్,బిక్షపతి, నార్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేచర్యలను మానుకోవాలి

### -మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య



**మాడుగులపల్లి జనవరి19( నినాదం):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేసే కార్యకర్తలను దూరం చేసి పార్టీ ప్రతిష్టను భంగం కలిగించే చర్యలను మానుకోవాలని మాడ్గులపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన గ్రామశాఖ అధ్యక్షుడు, గ్రామపంచా యతీ సర్పంచ్ లు వ్యక్తిగత కారణా లతో మాజీ సర్పంచ్ ను అయిన తనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించడం వీరి అవకాశవాదానికి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఆరూరి నరేష్ తో కలిసి ప్రకటించడాన్నిమాజీ సర్పంచ్ కర్ణం లింగయ్య తీవ్రంగా ఖండించారు.

## మిర్యాలగూడలో ప్రజాస్వామ్యం ఖూనీ

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ

**మిర్యాలగూడ జనవరి 19 (నినాదం):**
ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్న కుట్రలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని బిఆరచవతీతీచస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ రాజకీయాల నుంచి ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలనే దుర్మార్గపు ఆలోచనతోనే ఈ రిజర్వేషన్లు రూపొందించారు. ఇది ముమ్మాటికీ పథకం ప్రకారం చేస్తున్న అణచివేత చర్య. ఒక వర్గంపై మీకున్న కక్షను రిజర్వేషన్ల రూపంలో చూపిస్తారా జనాభా లెక్కలకు, ఓటర్ల జాబితాకు పొంతన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికార అండతో మీరు ఎన్ని గందరగోళాలు సృష్టించినా.. వాటన్నింటినీ చిత్తు చేసే ప్రణాళికలు మా నాయకులు, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గా వద్ద సిద్ధంగా ఉన్నాయి. మీ కుతంత్రాలను తిప్పికొట్టే సత్తా మాకుంది. పట్టణ ప్రజలు అమాయకులు అనుకోవద్దు, తప్పుడు రిజర్వేషన్లతో గెలవాలనుకునే మీ నీచ రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన,ఎటువంటి పరిణామాలు సృష్టించిన మిర్యాలగూడ మున్సిపాలిటి ఎన్నికల్లో మీకు కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు..

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని ప్రసిద్ధ శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి-- సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ. శ్రీరామలింగేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన లో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

### - ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



**చేవెళ్ల, జనవరి 19 ( నినాదం):**-రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని, ఆ దిశగా బీఆర్?ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్?పరిధి ఇబ్రహీంపల్లి వార్డులోని అట్లాస్ ఫంక్షన్?హాల్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇబ్రహీంపల్లి వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు దాదాపు 25 మంది, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్? కమిటీ మాజీ చైర్మన్?, బీజేపీ నాయకుడు మిట్ట వెంకట రంగారెడ్డి, ఆయన సతీమణి మిట్ట లతారంగారెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్?ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సబితారెడ్డి బీఆర్?ఎస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్? నాయకత్వాన్ని యావత్? తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ విధానాలు నచ్చకనే భారీ మొత్తంలో పార్టీని వీడి గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఖాలేద్, సలీం, షాహెద్, రియాజ్, ముస్తఫా, మహ్మద్‌నహీం, కైసర్, ఆసిఫ్, మహ్మద్‌ఫర్హాన్, మహ్మద్‌ఖలీల్, అద్నాన్, మహ్మద్‌సలీం, చేవెళ్ల మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకుడు మిట్ట వెంకట రంగారెడ్డి, ఆయన సతీమణి మిట్ట లతారంగారెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు తలారి యాదయ్య, బేగరి అనిల్, రామగౌడ్, దశరథ్, స్వామిగౌడ్, సత్యనారాయణ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ దాతర్, కుమార్, ముజీబ్, అబ్దుల్‌ఘని, చాకలి కృష్ణ, ప్రశాంత్, నర్సింలు పాల్గొన్నారు.

## నీరుకుల్ల సమ్మక్క జాతర వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

### జాతర చైర్మన్‌గా పొన్నం చంద్రయ్య గౌడ్



**సుల్తానాబాద్, జనవరి 19(నినాదం):**
నీరుకుల్ల వెగురుపల్లి సమ్మక్క సారలమ్మ జాత రకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తు న్నామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ స్పష్టం చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ గా సుల్తానా బాద్ మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన పొ న్నం చంద్రయ్య గౌడ్ నియామకమైనట్లు సోమవా రం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు నియామక పత్రాన్ని అందజేశారు . కమి టీ సభ్యులుగా నేరెళ్ల రాజయ్య , అడ్డగుంట శ్రీని వాస్ , కోమల ప్రశాంత్ , సిరిసిల్ల కళావతి లు ని యామకమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ గా నియామకమైన పోన్నం చంద్రయ్య గౌడ్ మాట్లా డుతూ, మినీ మేడారం గా పేరుగాంచిన నీరుకుల్ల వేగురుపల్లి శ్రీ సమ్మక్క సారాలమ్మ జాతర 28, 29, 30 తేదీలలో ఘనంగా నిర్వహించబడునని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు పకడ్బందీగా మెరుగైన వసతులను కల్పిస్తున్నామని, ఆయన అన్నారు. అలాగే తన నియమకానికి సహకరిం చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

### -పట్టణ సీఐ వెంకటయ్య



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 19 (నినాదం) :**
సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని జయ పాఠశాలలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోడ్డు ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ ఎసచవతీతీచ సాయిరాం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల సమయంలో రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత అంశంపై వ్యాసరచన పెయింటింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఉపేందర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కోసం 'సత్యసాయి సంజీవని'



సిద్దిపేట,జనవరి 19(నినాదం):
గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత వైద్య సేవలందించేందుకు సత్యసాయి సేవా సంస్థ సిద్దిపేట జిల్లా కొండపాకలో ఏర్పాటు చేసిన సత్యసాయి సంజీవని సెంటర్? ఫర్? చైల్డ్? హార్ట్? కేర్? అండ్? రీసెర్చి సెంటర్? ప్రారంభించుకోవడం జరిగిందని డి ఎం హెచ్ వో ధనరాజ్ తెలిపారు. సోమవారం సిద్దిపేట జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అందరికీ పుట్టకతో వచ్చే గుండె జబ్బులు గురించి జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశానుసారం డిఎంహెచ్ వో ధనరాజ్ ఆధ్వర్యంలో సీఎంఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 70 మంది డాక్టర్లు పాల్గొన్నారు. డిఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రారంభ దశలోనే రోగ నిర్ధారణ మరియు హాస్పిటల్ కు రిఫర్ చేయటం వలన శిశు మరణాలు తగ్గించవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం జిల్లా అంతట జరపాలని నిర్ణయించారు. శ్రీ సత్యసాయి సంజీవని హాస్పిటల్లో పుట్టుకతో గుండె జబ్బులు వున్న వారికి పూర్తిగా ఉచితంగా చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. హెచచవతీతీచడి డా. సురేష్, డాక్టర్ సృజన్, శ్రీ సత్యసాయి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే గుండెజబ్బులు లేని సిద్దిపేట జిల్లాగా చూడాలనేదే నా కోరిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం సహాయక యూనిట్స్ పరిశీలన



కొత్తగూడెం, జనవరి19(నినాదం)
జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం వారి సూచనలు మేరకు జిల్లా ఎస్.వో.ఎస్.టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో కలసి జిల్లాలోని స్వయం సహాయక యూనిట్స్ ని సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పాల్వంచ లోని చరిత ఆర్గానిక్ ఉత్పత్తులు, కముజు పిట్టల పెంపకం, నాగారం గ్రామంలోని కొర్రమీను చేపల పెంపకం యూనిట్, మొరంపల్లి బంజరులోని సేంద్రియ కూరగాయల సాగు, లక్ష్మీదేవి పల్లిలో నాటు కోళ్లు, బాతులు పెంపకం యూనిట్స్ మరియు చండుగొండ మండలం బెండాలపాడు గ్రామంలోని వెదురు వస్తువుల తయారీ యూనింట్స్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలతతో కలిసి డీవీఎంసీ మెంబర్స్ సామ్య నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మి బాయి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఆర్ వి ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు సన్మానం



**మల్హర్, జనవరి 19 (నినాదం)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం సోమవారం మల్లారం గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మేకల రాజయ్య, ఉప సర్పంచ్ ఆవిరినేని పురుషోత్తం రావు, ఇరువురికి మర్యాద పూర్వకంగా సన్మానం చేయడం జరిగింది. ఐ కె పి, వి ఓ లు అందె శ్రీదేవి,బత్తుల అంజలి, మంథని సృజన తదితరులు పాల్గొనడం జరిగింది

## మహిళల ఉన్నతే ప్రగతి



**చేవెళ్ల జనవరి 19 (నినాదం ):-** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ పట్టణంలోని అంజనీ దేవి ఫంక్షన్ హాల్ లో మున్సిపాలిటీకి సంబంధించిన మహిళలకు"మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి"లి పేరిట డ్వాక్రా సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మహిళల ఐక్యతకు ఈచీరలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, ఆమె బాటలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రెడ్డి



**మహేశ్వరం జనవరి 19 ( నినాదం)**
ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి ఆకస్మత్తుగా అనారోగ్యంతో గచ్చిబౌలి పరిధిలోని హోం మీద హాస్పిటల్ లో అడ్మిట్ కావడం తో చికిత్స పొందుతున్న బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడితో పాటు కుటుంబ సభ్యుల సోదరులు సూరెడ్డి జంగారెడ్డి సూరెడ్డి గోపాల్ రెడ్డి తో మాట్లాడిన ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అవసరమైన మెరుగైన వైద్య చికిత్స కోసం ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితుడు త్వరగా కోలుకొని ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. ఆస్పత్రి వాతావరణం, అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాధితుడికి అవసరమైన మందులు, పరీక్షలు సకాలంలో అందేలా చూడాలని ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో తమకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లతో పని చేయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు : ఎస్సై గోపాల్ రెడ్డి

**కోదాడ,జనవరి19(నినాదం)**
మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై గోపిరెడ్డి తెలిపారు. ఆపరేషన్ స్మైల్ -శ×× లో భాగంగా షీ టీం మల్లేష్ , సిబ్బంది తో కలిసి రామాపురం క్రాస్ రోడ్ వద్ద ఆటోమొబైల్ షాపులో పనిచేస్తున్న ఇద్దరు మైనర్ల ను విడిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లుగా తెలిపారు. సదరు షాప్ యజమాని పై లేబర్ ఆఫీసర్ తులసిరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపిరెడ్డి తెలిపారు.

## భూపాలపల్లి ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచులు



**మహాదేవపూర్ జనవరి 19, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మహాదేవపూర్ మండలంలోని సర్పంచులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మద్దులపల్లి,పలుగుల, చంద్రుపల్లి గ్రామాల సర్పంచులు సరిత, విజయలక్ష్మి, గురుసింగ బాపులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట జనవరి 19,(నినాదం):**
సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో పుల్లూరు బండ జాతర శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామి వారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పంట పొలాలు పాడి పశువులు చల్లగా ఉండాలని కోరారు.

మంగళవారం ; తెలంగాణ
20 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏది?

## బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి రాజు గౌడ్ విమర్శ



**నల్లబెల్లి, జనవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నల్లబెల్లి మండల కేంద్రంలో ఒక్క అభివృద్ధి పనిని కూడా చేపట్టలేదని బీఆరచవతీతీచస్ నాయకులు మేడిపల్లి రాజు గౌడ్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎలాంటి అభివృద్ధి, చేయకుండా ఈ రోజు గ్రామాభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏదైనా ఉంటే ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.నల్లబెల్లి మండలంతో పాటు నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నాయకుడు బీఆరచవతీతీచస్ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి అని స్పష్టం చేశారు. అలాంటి నాయకులపై విమర్శలు చేసే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు కానీ, ఆ పార్టీకి కానీ లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఎస్సారెస్పీ 38 డీబీఎం కెనాల్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ వివక్షను ప్రదర్శిస్తోందని రాజు గౌడ్ ఆరోపించారు. గీసుకొండ మండలం నుంచి భూపాలపల్లి వరకు విస్తరించిన కెనాల్‌కు సంబంధించిన భూములపై సమగ్రంగా హద్దులు నిర్ణయించాల్సి ఉండగా, కేవలం నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ భూములకే పరిమితం కావడం పూర్తిగా రాజకియ కోణంతో కూడిన చర్యగా అభివర్ణించారు. ప్రజల భూములను కబ్జా చేయాలనే దురుద్దేశం తోనే ఈ చర్యలు చేపడుతున్నారని ఆరోపించిన ఆయన, ఈ వివక్ష పూరిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల ప్రవీణ్ కుమార్, గుండాల సుమన్, వైనాల మధుకుమార్,కనకం రాజశేఖర్, కనకం శ్రీకాంత్, దండు ప్రవీణ్, మహమ్మద్ సద్దాం, పుచ్చకాయల శ్రావణ్, తంగెళ్ల సుఖేష్, పున్నం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్జీ యాకుబ్‌కు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు



**నల్లబెల్లి, జనవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గజ్జీ యాకుబ్ అనారోగ్యంతో మృతి చెందడం స్థాని కంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతి వార్త తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ యాదవ్ నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తిని మహేష్ యాదవ్ మాట్లాడుతూ, గజ్జీ యాకుబ్ నల్లబెల్లి గ్రామంలో అందరికీ సుపరి చితుడిగా, ఆప్యాయ స్వభావంతో జీవించారని అన్నారు. ఆయన అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కఠిన సమయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరఫున కుటుంబానికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ నివాళుల కార్య క్రమంలో మాసం పెల్లి ప్రభాకర్, గాజు బిక్షపతి, కన్నీబోయినా సురేష్, పోడేటి కిషోర్, పరికి త్యాగరాజ్, రాజు, వైనాల సారయ్య, బాపూరావు, పోడేటి పవన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారు మృతుని పార్థివదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు.గజ్జీ యాకుబ్ మృతి పట్ల నల్లబెల్లి మండల కేంద్రంలోని పలువురు ప్రజాప్రతిని ధులు, వివిధ వర్గాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసంతప్త కుటుంబానికి భగవం తుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐకి బీఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ ఫిర్యాదు




**నల్లబెల్లి, జనవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గద్దెలను కూల్చివేయాలంటూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు మండల సబ్? ఇన్?స్పెక్టర్ ఆఫ్ పోలీస్?కు సోమవారం ఫిర్యాదు అందజేశారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు సమర్పించారు. ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ, బీఆర్ఎస్ పార్టీ గద్దెలను అన్ని గ్రామాల్లో కూల్చివేయాలి. బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలి,అంటూ వ్యాఖ్యలు చేశారని ఫిర్యాద ులో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలు ప్రజల్లో విభేదాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, రాజకీయ పార్టీల మధ్య ఉద్రిక్తతలకు దారితీయవచ్చని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకునే హక్కు ఉన్నప్పటికీ, హింసాత్మక భావజాలాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలు శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వంటి అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను సమన్వయం చేసి శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత వహించాల్సి ఉండగా, ఈ తరహా వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా ఉండటం బాధాకరమనిబీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఇటువంటి వ్యాఖ్యల వల్ల గ్రామస్థాయిలో పార్టీ కార్యాలయాలు,గద్దెలపై దాడులు జరిగే అవకాశం ఉందని, తద్వారా, శాంతి యుత వాతావరణం దెబ్బతింటుందని వారు పేర్కొన్నారు. ప్రజలను తప్పుదారి పట్టిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మండల పార్టీ తరఫున పోలీసులను, వినయపూర్వకంగా కోరినట్లు ఫిర్యాదులో తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంను సాధించేందుకు సాధన చేయాలి

## పదిలో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు చర్యలు

## జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైనీ..!






**పాలేరు జనవరి 19( నినాదం):** విద్యార్థులు అనుకున్న లక్ష్యంను సాధించేందుకు సాధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి చైతన్య జైనీ సూచించారు. తన సొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థులకుమండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో విద్యార్థుకు స్నాక్సను అందించే కార్యక్రమంను ప్రారంభించారు. ఆమె మాట్లాడారు. విద్యార్థులు ముందుగా ఓలక్ష్యంను ఎంచుకోవాలని అన్నారు. అది సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. లక్ష్యం వైపు విద్యార్థులు దూసుకెళ్లాలని సూచించారు. తాను కూడ కష్టపడి ఈస్థాయి వచ్చినట్లు తెలిపారు. సమాజం, ప్రకృతి మనకు ఎంతో కొంత అందించిందన్నారు. అందులో మనం కూడ కొంత అందించాలని సూచించారు. విద్యార్థులకు పదో తరగతి ప్రారంభం. మాతమేన్నారు. ఉన్నత విద్యను నేర్చుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రతీవిద్యార్థి సీమంతుడుగా నిలబడాలంటే విద్య ఒక్కటే కారణం అన్నారు. పదోతరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పదిలో అత్యధికంగా మార్కులు సాధించిన ఇరువురు విద్యార్థులకు తాను సొంతంగా సైకిళ్లు ను అందిస్తానన్నారు. డీఈవో స్పూర్తితో మరి కొంత మంది ఉపాధ్యాయులు విద్యార్థులకు స్నాక్స్ ను అందించేందుకుముందుకు వచ్చారు. వీరిని డీఈవో అభినందించారు. కార్యక్రమంలో ఏయంవో ప్రభాకర్రెడ్డి, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, యంఈఓ బీ.చలపతిరావు, స్థానిక హెచ్యేం. గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాక్షేత్ర వ్యవస్థాపకుడు... తొలితరం సినిమా నటుడు

## బందా కనక లింగేశ్వరరావు జయంతి




తెలుగు సినిమాల్లో మొట్టమొదటి కృష్ణ పాత్రధారి రఘురా మయ్య (పృధ్వీపుత్ర: 1933 కుచేల: 1935). అయితే రెండో కృష్ణుడు బందా కనక లింగేశ్వరరావు (ద్రౌపదీ మానసంరక్షణం: 1936). నాటి నటులకు ముఖ్యమైన అర్హత చక్కని కంఠంతోపాటు పాట, పద్యం పాడడం. బందా రంగస్థలం మీద ఎన్నో పాత్రలు ధరించి పేరు తెచ్చుకొన్నా- 'కృష్ణ పాత్ర ఆయన అభిమాన పాత్ర' అని చెప్పుకొనే వారు. 'చిత్ర నళీయం' నాటకంలో బాహుకుడి పాత్రను అద్భుతంగా నటించేవారని పేరు. పలు రసాల రాగాల్లో పద్యాలు చదివేవారు.

బందావారు ధరించిన పాత్రల్లో ముఖ్యంగా చెప్పుకునేవిగా శ్రీక్రష్ణుడు, కాళిదాసు, బిల్వ మంగళుడు, సారంగ ధరుడు, శ్రీరాముడు, కర్ణుడు, నలుడు, బాహుకుడు, ప్రతాప రుద్రుడు, 'కన్యాశుల్కం'లో గిరీశం, సలీమ్, అల్లూరి సీతా రామరాజు, చంద్రగు ప్తుడు, విజయ రామరాజు (బొబ్బిలి యుద్ధం) పానుగంటి వారి 'కంఠాభరణం'లో పిచ్చి రామశాస్త్రి, పేరిగాడు మొదలటైనవి. రంగస్థల నటుల్లో వటైవిధ్యమైన ఇన్ని పాత్రలు ధరించిన వాళ్లు తక్కువ. ఎవరు ఏ పాత్రలో పేరు తెచ్చుకుంటే ఆ పాత్రనే ప్రేక్షకులు ఎక్కువగా కోరుకునేవారు. కాని, బందా విషయంలో వేరుగా వుండేది. ఏ నాటకం వేసినా కనకలింగేశ్వరరావు ఉంటే చాలు- మంచి నటన, పద్యాలూ వుం టాయని జనం విరగ బడేవారు. కురుపాం జమీందారు 'అభినవకృష్ణ' అన్న బిరుదును, జయంపురం మహారాజా 'నటశేఖర' బిరుదునూ బందాకు ప్రదానం చేశారు.తెలుగు టాకీ తొలి తరానికి చెందిన సినిమా నటుడు బందా కనక లింగేశ్వరరావు. సుప్రసిద్ధ రంగస్థల, సినిమా నటుడు, ఆకాశవాణి, నాటక ప్రయోక్త, నాట్యకళా పోషకుడు, కూచిపూడి కళాక్షేత్ర వ్యవస్థాపకుడు అయిన బందా కనకలింగేశ్వరరావు (జనవరి 20, 1907- డిసెంబరు 3, 1968 కృష్ణా జిల్లాలోని ఆటపాక గ్రామంలో జన్మించారు. ఆటపాకలో ప్రాథమిక విద్యాభ్యాసం, అనంతరం బందరు నోబుల్ కళాశాలలో చదివి, మద్రాసు లా కళాశాల నుండి 1932 లో బి.ఎల్. పట్టా పుచ్చుకున్నారు. 1934లో మొదట న్యాయవాదిగా పనిచేసి, తరువాతి కాలంలో తనకు సంతృప్తిని కలిగించే నాటక ప్రదర్శనమే వృత్తిగా చేసుకున్నారు. నాటకరంగంలో ప్రవేశించిన అనంతరం మొదట్లో కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. అయితే అందివచ్చిన ప్రతిఒక్క పాత్రలో ఒదిగిపోతూ తన ప్రతిభను నిరూపించుకుంటూ దూసుకెళ్లారు. దర్శకులు ఏపాత్ర ఇచ్చినా కాదన కుండా అందులో పూర్తి లీనమైపోయి తన ప్రతిభతో ముగ్ధుల్ని చేసేవారు. నాటకాలలో తనకు అత్యంత ఇష్టమైన బాహుకుడు, బిల్వ మంగళుడుతో పాటు, అనేక పాత్రలు పోషించారు. అయన ఏలూరులో 1938లో నాటక కళాశాలను స్థాపించి పలువురు నటులకు శిక్షణ ఇచ్చారు. ప్రభాత్ థియేటర్ అనే సంస్థను స్థాపించి నాటక ప్రయోక్తగా నూతన ప్రదర్శన రీతులను ప్రవేశపెట్టారు.

1937,ఫిబ్రవరి5విడుదలటైన పి.పుల్లయ్య దర్శకత్వం వహించినతెలుగు చలనచిత్రంలో బందా... సారంగధరని పాత్ర పోషించారు. ఈ చిత్రంలో బందా కనకలింగేశ్వర రావుతోపాటు, అద్దంకి శ్రీరామమూర్తి, పులిపాటి వెంకటేశ్వర్లు, కొచ్చర్లకోట సత్యనారాయణ, శ్రీరంజని సీనియర్, కన్నాంబ, పి.శాంతకుమారి , బాలామణి తదితరులు నటించగా, ఆకుల నరసింహారావు సంగీతం అందించారు.

తెలుగు సినిమా ప్రపంచంలో మొదటి తరం సినిమాలైనౌబాలనాగమ్మ (1942) లో కార్యవర్ధి రాజూ (బాలనాగమ్మ భర్త )గా,ద్రౌపదీ మాన సంరక్షణ (1936),పాదుకా పట్టభిషేకం (1945),సారంగధర 1937 తదితర సినిమాలలో నటించారు. కూచిపూడి నాట్యకళకు ఎనలేని సేవ చేశారు. ప్రభుత్వ సాయంతో కూచిపూడి గ్రామంలో సిద్ధేంద్ర కళాక్షేత్రం నెలకొల్పి నిర్వహించారు. కూచిపూడి నాట్య కళ గురించి ప్రముఖ పత్రికలలో వ్యాసాలు రాసి దాని ప్రాధాన్యాన్ని అందరికీ తెలియ జేశారు. 1956లో ఆకాశవాణిలో నాటక ప్రయోక్తగా పనిచేసి వివిధ నాటకాలను, నాటికలను ప్రసారం చేశారు. నాయింట్లో కూడా ప్రవేశించినదే, గుక్కెడు నీళ్లు, పందిలి క్రింద, స్నేహ లతాదేవి తదితర కథలను భారతి, గృహలక్ష్మి, ప్రవాహ వాణి, విశాలాంధ్ర తదితర పత్రికలలో రాశారు. ఆటపాక గ్రామంలో ఒక శివాలయాన్ని, ఒక చెరువును తవ్వించడమే కాకుండా ఒక వేద పాఠశాలను కూడా స్థాపించారు.

1964లో కేంద్ర సంగీత నాట?క అకాడమీ పురస్కారం

ఆయన 1964 లో "కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు"ను పొందారు. ఉత్తమ నటనకు "రాష్ట్రపతి అవార్డు" లభించింది. ఆయనకు ఏడుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన జన్మ శతాబ్ది ఉత్సవాలను హైదరాబాదులో 2006-07 సంవత్సరాలలో ఘనంగా నిర్వహించారు. బందా కనక లింగేశ్వరరావు 1968 డిసెంబర్ 3 న మరణించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

# మానవులతో సహవాసం ఇష్టపడే పెంగ్విన్ పక్షులు !

చూపులకు అందంగా, నలుపు తెలుపుల సమ్మిళిత వర్ణాలతో బొద్దుగా, ముద్దుగా కనిపించే ఎగురలేని అమాయక పెంగ్విన్ జల పక్షుల సంఖ్య రోజు రోజుకు తరుగుతూ అంతరించే అంచున ఉన్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించడం ఒక జీవవైవిధ్య విఘాత హెచ్చరికగా భావించాలి. అన్ని రకాల జీవజాతుల మనుగడతోనే మానవాళి పర్యావరణ హిత ఉజ్వల భవిత ఆధారపడి ఉందని మనకు తెలుసు. పెంగ్విన్ అనబడే నీటిలో నివసించే పక్షులు అధికంగా దక్షిణ అర్ధగోళం(సదరన్ హెమిస్పియర్)లో సహజంగా కన్పిస్తాయి. పెంగ్విన్?లలో దాదాపు 20 రకాల జాతులు ఉన్నాయి. వీటిలో అతి పెద్ద రకాలను 'ఎంపెరర్ పెంగ్విన్?'లుగా, అతి చిన్న జాతి పెంగ్విన్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తీరప్రాంతాల్లో కనిపిస్తాయి. వీటి సహజ నలుపు తెలుపు వర్ణాలు సముద్ర జలాల్లో వీటిని వేటాడే జీవుల నుంచి కనిపించకుండా (క్యామోఫ్లాజ్) ఉండడానికి దోహదపడతాయి.

పెంగ్విన్ పక్షుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందా !

పక్షుల వర్గంలో ఉన్న పెంగ్విన్?లు ఎగురలేనప్పటికీ అద్భుతంగా ఏకధాటిగా 60 మైళ్ల వరకు తమ రెక్కల సహాయంతో ఈదడం, 530 మీటర్ల లోతు వరకు డైవింగ్ చేయగలవు. వేగంగా ఈదగల 'జెండా పెంగ్విన్?'లు గంటకు 35 కిమీ దూరం ప్రయాణం చేయగలవు. పెంగ్విన్ పక్షి జాతులను కాపాడుకోవడానికి సామాన్య జనాల్లో అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 20 జనవరిన "పెంగ్విన్ అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. మానవ కదలికలు లేని ప్రదేశాల్లో స్వేచ్ఛగా జీవించగల పెంగ్విన్? పక్షుల మనుగడ కాలక్రమంలో ప్రశ్నార్థకంగా మారుతున్నది. పర్యావరణ కాలుష్యం, భూతాపం, ప్రతికూల వాతావరణ మార్పులు, అతిగా చేపలు పట్టడం, అవి నివసించే ప్రాంతాల్లో మానవ కదలికలు పెరగడం, మానవ అనవసర కదలికలతో పెంగ్విన్ పక్షుల ఉనికి ప్రమాదంలో పడుతున్నది. పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించడానికి పెంగ్విన్ పక్షుల విచిత్ర ప్రవర్తనలు గమనించడం జరుగుతుంది.

పెంగ్విన్ అవగాహన దినం కార్యక్రమాలు

పెంగ్విన్ అవగాహన దినం-2025 వేదికగా పెంగ్విన్ పక్షుల గూర్చి వివరాలను తెలుసుకోవడం, వాటికి సంబంధించిన వీడియోలను చూడడం, విద్యాలయాల్లో ఈ అరుదైన, అందమైన పక్షుల గూర్చి పోటీలు నిర్వహించడం, సమీప జంతు ప్రదర్శనశాలలకు వెళ్లి పెంగ్విన్ పక్షులను చూసి అబ్బురపడడం, వాతావరణ ప్రతికూల మార్పుల దుష్ప్రభావాలను వివరించడంతో కొనసాగాలి. దశాబ్దాలుగా మానవ తప్పిదాలతో పెంగ్విన్‌ల సంఖ్య గణనీయంగా పడిపోతున్నది. ఈ విపరీత ప్రవర్తనలు ఇలాగే కొనసాగితే పెంగ్విన్‌లను ప్రత్యక్షంగా చూడడం మరిచి వీడియోలు, ఫోటోల్లో మాత్రమే చూసి తృప్తిపడే రోజులు రావద్దని, జీవ వైవిధ్య వ్యవస్థలను కాపాడడమే సురక్షిత మానవ మనుగడకు పునాది అని తెలుసుకుందాం, సౌందర్యరాశి అయిన పెంగ్విన్ పక్షులను అక్కున చేర్చుకుందాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని ఎం ఆర్ సి లో సోమవారం పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ను ఇన్చార్జి మండల విద్యాధికారి గావుడే హనుమంతు, పీజీహెచచవతీతీచంలు నానాజీ, పెద్దులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్ట్ లో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పించి అన్ని కేటగిరీ ప్రమోషన్లు ఇవ్వాలని, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని, డిఏ బకాయిలు త్వరగా మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌటాల మండల అధ్యక్షులు రామగిరి సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కోశాధికారి అంకుష్, అసోసియేట్ అధ్యక్షులు బి. హరికృష్ణ, చింతల మానేపల్లి మండల అధ్యక్షులు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా కార్యదర్శి గజానంద్, శ్రీనివాస్, రవి కుమార్, సంఘ సభ్యులు సుధాకర్, అవినాష్, కృష్ణ, ప్రశాంత్, రాకేష్, కవిత, కళ్యాణి, ప్రియాంక, హిమబిందు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ప్రాజెక్టులు... నిర్వాసితులు

**భారతదేశంలో అభివృద్ధి ప్రేరేపిత నిర్వాసిత్వం చారిత్రకంగా వలస పాలనతో మొదలైంది. రోడ్డు రవాణా రైల్వేలు విద్యుత్ ప్రాజెక్టులు ఓడరేవులు విమానాశ్రయాలు తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించడం వలన వేలాదిగా ప్రజలు నిర్వాసితులు కావడం గమనించవచ్చు. సహజంగా అడవులు నదీ తీరాలు ఖనిజనిక్షేపాలున్న ప్రాంతాలు అభివృద్ధి ప్రాజెక్టులు ఎక్కువగా ఆకర్షించబడే ప్రాంతాలు. అంతేకాకుండా అభివృద్ధి ప్రాజెక్టులు అత్యధికంగా వెనుకబడిన గిరిజనులు నివసించే ప్రాంతాలలో ఎక్కువగా ఉండడం వలన ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసింది.**



దేశ జనాభాలో 8% ఉన్న గిరిజనులలో 40శాతం మంది అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా నిర్వాసితులు కావడం గమనించాల్సిన విషయం. అభివృద్ధి పేరిట నిర్వాసిత్వం అత్యధిక స్థాయిలోగల దేశాలలో భారతదేశం ఒకటిగా చెప్పవచ్చు. అయితే నిర్వాసిత్వానికి సంబంధించిన నమ్మదగిన అధికారిక గణాంక సమాచారం అందుబాటు లేదు. 1994 సంవత్సరానికి అందుబాటులో ఉన్న అధికారిక సమాచారం ప్రకారం 15.5 మిలియన్ల ప్రజలు నిర్వాసితులైనారు. ప్రభుత్వ మాత్రం 11.5 మిలియన్లు మాత్రమే నిర్వాసితులైనట్లు గుర్తించింది. దేశంలో నిర్మించబడిన ఆనకట్టల సంఖ్య ఆధారంగా లెక్కిస్తే అభివృద్ధి పేరిట నిర్వాసితుల సంఖ్య 21 నుండి 33 మిలియన్ల దాకా ఉండవచ్చునని మరో అంచనా. గత 50 సంవత్సరాల కాలంలో దేశంలోసుమారు 3300 పెద్ద ఆనకట్టలు నిర్మించబడినట్లు ఒక నివేదిక. వీటిలో అత్యధిక ఆనకట్టలు అనగారిన వర్గాలలో తీవ్రస్థాయిలో నిర్వాసితులు అవ్వడానికి కారణం అయ్యాయి .

**సర్దార్ సరోవర్ ప్రాజెక్టు:**

ఆనకట్టల నిర్మాణం ఎంత దారుణంగా నిర్వాసిత్వానికి దారితీస్తుందో సర్దార్ సరోవర్ ప్రాజెక్టు ద్వారా తేట తెల్లమైంది. భారతదేశంలో అత్యంత వివాదాస్పదమైన ప్రాజెక్టుగా ఇది గుర్తింపు పొందింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 30పెద్దఆనకట్టలు 135 మధ్య తరహా మిగతావి చిన్న ఆనకట్టల నిర్మాణానికి రూపకల్పన జరిగింది. గుజరాత్ మధ్యప్రదేశ్ లకు విస్తరించిన ఈ ప్రాజెక్టు 42 వేల కుటుంబాలను నిర్వాసితులను చేస్తుందని అధికారికంగా ప్రకటిస్తే నర్మదా బచావో ఆందోళన వంటి ప్రభుత్వ యేతర సంస్థలు 85వేల కుటుంబాలు 5లక్షలమంది నిరాశ్రయులవుతారని తేల్చాయి. నిర్వాసితుల సంఖ్య నిర్ధారించేటప్పుడు జీవనోపాదులు కోల్పోయే వారిని పరిగణించాలన్నది వీరి వాదన. నర్మదా వ్యాలీ ప్రాజెక్టు వల్ల 25 మిలియన్ల ప్రజలు జీవన విధానాన్ని నది గర్భంలోని పర్యావరణ మొత్తం ప్రభావితం చేస్తుందని పర్యావరణ వేత్తల అభిప్రాయం.

**తెహ్రి ప్రాజెక్ట్:**

భారతదేశంలోని మరో బహుళార్ధ సాధక ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు వల్ల 13413 మంది నిర్వాసితులవుతా రని మొదట 1969 లో అంచనా వేస్తే 1979లో ఈ సంఖ్య 85600కి పెరిగింది. 1995లో తెహ్రి ప్రాజెక్ట్ అభివృద్ధి సంస్థ (డీపీడీవో) 1995లో వెల్లడించిన నివేదికలో 135 ప్రభావిత గ్రామాలలో 37 గ్రామాలు పూర్తిగా నీట మునుగుతాయని 13,000 హెక్టార్ల భూమి ముంపునకు గురవుతుందని తెలిపింది. అందులో మరో వివాదం ఏమిటంటే ఆనకట్టలు నిర్మిస్తున్నారు ప్రజలను నిర్వాసితులను చేస్తున్నారు. అడవులు మునిగిపోయాయి కానీ అర్ధాంతరంగా ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి .ఎప్పటికీ పూర్తి కాలేదు వీటిని నిర్మాణంలో భాగస్వాములైన రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లు పాలన సిబ్బంది మినహా ప్రభావిత కుటుంబాలకు ప్రయోజనాలు ఎన్నడూ దక్కలేదని వాదన. నర్మదా ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్లో 1990లో మొట్టమొదటి నిర్మించిన బార్గి ఆనకట్ట ఇందుకుప్రత్యక్ష ఉదాహరణ చెప్పవచ్చు. అంచనాకు మించి ఆనకట్ట వ్యయం పదిరెట్లు పెరిగింది 101 గ్రామాల్లోని 70వేలమంది నిర్వాసితులు అవుతా రని అంచనా వేస్తే వాస్తవానికి 162 గ్రామాలలోని ఒక లక్ష 14వేలమంది నిర్వాసితులైనారు. ప్రజలను ఖాళీ చేయించడానికి ముందస్తు సమాచారం లేకుండానే రిజర్వాయర్ను నీటితో నింపారు. ఈ ప్రయత్నంలో నీటి ప్రవాహం వచ్చి పడుతుంటే ప్రభావిత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వీరికి పునరావాసం కల్పించలేదు నష్టపరిహారం దక్కలేదు కొందరు ఆకలితో చనిపోయారు మిగతావారు ఓబల్పూర్ లోని మురికి వాళ్లలో తలదాచుకున్నారు.

**నిర్వాసిత ప్రభావాలు:**

నిర్వాసితులయ్యేవారు తాను తన తరాలుగా నివా సం ఉంటున్న ప్రాంతాన్ని వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లడం వలన నిరుపేదలు నిరక్షరాక్షలు సంఘటిత శక్తి లేని నిర్వాసితులు శక్తివంతమైన కార్పొరేట్ శక్తుల ముందు నిస్సహాయులుగా నిలిచిపోతున్నారు. నిర్వాసిత్వం పనికి వాళ్లను పెంచుతుంది నిర్వాసిత్వం మానవ సంబంధాలపై తీవ్రప్రభావాన్ని చూపుతుంది .కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి ప్రాజెక్టులు ఒకదాని వెంట ఒకటి ప్రారంభించడం అంతులేని నిర్వాసిత్వానికి కారణం అవుతున్నాయి. ఉదాహరణకు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని సింగోలీ ప్రాజెక్ట్ అభివృద్ధి ప్రాజెక్టు బలవంతంగా గ్రామీణ వ్యవసాయ కుటుంబాలను గిరిజన తెగలను వారి నివాసాల నుంచి కొత్త ప్రపంచంలోకి నెట్టి వేయడం వలన వారి యొక్క జీవనాధారం బ్రతుకులు ఆగమైపోయాయి.

**నిపుణుల సూచనలు:**

అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందే నిర్వాసిత్వ ప్రభావం ముగింపు జరగాలి. నిర్వాసిత్వం వల్ల ప్రభావితమయ్యే ప్రజల ప్రజాబృందాల మానవ హక్కులను పూర్తిస్థాయిలో కాపాడే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.బలవంతపు తొలగింపునకు ప్రత్యామ్యంగా ఉండేవి అవకాశాన్ని రాష్ట్రాలు వదులుకోకూడదు. ప్రాజెక్టుల రూపకల్పన అమలుకు ముందస్తుగానే ప్రభావిత ప్రజలు వర్గాలను సమూహాలను పూర్తిస్థాయిలో సమాచారం అందించాలి. నిర్వాసిత్వం వల్ల ఆస్తులు జీవనోపాదులు కోల్పోయిన వారికి తగిన న్యాయం చేకూర్చాలి. పునరావాసం పునరుత్పాదకల్పన అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలను అనుగుణంగా జరగాలి. నిర్వాసితులకు సంక్రమించవలసిన హక్కులు ఉల్లంఘన ఏ రూపంలో జరిగిన దాన్ని ఎదుర్కొని న్యాయం పొందటానికి వివిధ వర్గాలకు న్యాయ సేవలను అందించాలి. అభివృద్ధి నిర్వాసిత్వం మధ్య సమతూకం పాటించే విధానాలను నిర్ణయించడంలో రాజకీయ నాయకులు ఉద్యోగ వర్గం భాగస్వామి సరిపోదు. నిర్వాసిత్వం వల్ల ప్రభావితం వర్గాలు పౌరసంఘాల ప్రాతినిధ్యం తప్పనిసరి చేయాలి. అభివృద్ధి ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన వారికి తగిన న్యాయం జరగాలని ప్రతి ఒక్కరి ఆకాంక్ష. భూసేకరణ చట్టం 2013ను స్వాగతించిన మేధా పట్కర్ దేశంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న నిర్వాసిత్వం పట్ల తీవ్ర ఆందోళన నిరసన వ్యక్తం చేయడమే కాకుండా నర్మదా బచావో ఆందోళనను ముందుకు నడిపారు. ఆందోళన అనేక అభివృద్ధి ప్రేరేపిత నిర్వాసిత్వానికి దారి తీసే ప్రాజెక్టులకు విస్తరించింది. బాధితులకు న్యాయం దక్కేలా ఇది దోహదం చేసింది. బహుళ జాతి కంపెనీలు తమ ప్రాజెక్టులు పూర్తికావడానికి అధిక మొత్తంలో పరిహారం చెల్లించడానికి సిద్ధపడ్డాయి. అభివృద్ధి ప్రాజెక్టులపై తీవ్రమవుతున్న నిరసనలు పలు ప్రాజెక్టులు నిలిచిపోవడానికి కారణమయ్యాయి. మరికొందరి వాదన ప్రకారం ఏది ఏమైనా అభివృద్ధి నిర్వాసిత్వం అత్యంత సంక్లిష్టమైన సంబంధం కలిగినది. దీనికి చిత్తశుద్ధి మానవ దృక్పథం కావాలి. అయితే నిర్వాసితుల హక్కులు అంగీకరించినప్పటికీ ఇబ్బందులపై అధ్యయనం జరిపినప్పటికీ భాగస్వామ్య వర్గాలను గుర్తించినప్పటికీ అసమానతలతో కూడిన ఆర్థిక సంబంధాలు అధికార యంత్రాంగం ఉన్న దేశం లో బలవంతుల చేతిలో బలహీనుల హక్కులు ఉల్లంఘించబడే అవకాశాలు అధికం. కావున ఈ పరిస్థితిని సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు అంటున్నారు ప్రముఖ పర్యావరణ వేత్త మేధా పట్కర్....

**పందిరి శ్రీనివాసులు ఎంఏ( జాగ్రఫీ), బీఈడీ ఎంసీజే( జర్నలిజం) పిజిడిసిజే ( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ**



నినాదం
నినాదం అవని 07
మంగళవారం, జనవరి 19, 2026


## నూతన సర్పంచుకు సవాల్ గా మారిన డ్రైనేజీ వ్యవస్థ

**చింతపల్లి, జనవరి 19 ( నినాదం) :**



మండలంలోని తక్కెళ్లపల్లి గ్రామపంచాయతీ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచుకు డ్రైనేజీల మరమ్మత్తులు ఒక సవాల్ గా మారిందని చెప్పవచ్చు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించడానికి సోమవారం మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ రమావత్ వినయ్, ఎంపీ ఓ.ఇందూజా, గ్రామ కార్యదర్శి నాగేంద్ర లు గ్రామంలో ప్రతి వీధిని పరిశీలించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో పురాతనంగా ఉన్న బావిని పూడ్చివేసి , గతంలో ఆ ప్రాంతంలో న్యూట్రిషన్ పార్కు ను నిర్మించారు. అయితే ఆ వీధిలో నుంచి వచ్చే మురికి నీరు గతంలో ఆ పాత బావిలో చేరేదని స్థానికులు తెలిపారు. తోట నిర్మాణం చేయడంతో కొందరు తమ ఇంటి ముందు ఇంకుడు గుంతలు తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే గత రెండు సంవత్సరాలుగా కురిసిన వర్షాలకు మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో రోడ్డుపైకి వరదలాగా ప్రవహించడం కనిపించింది. దాంతో రహదారిపై నడవడానికి గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నూతనంగా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మేడపు అంజయ్య మురికి నీటి కాలువల సమస్యను పరిష్కరించడంలో భాగంగా రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని న్యూట్రిషన్ పార్కులో గతంలో ఉన్న ఇంకుడు గుంతలోకి మళ్లించడానికి మార్గం సుగమం చేయడంలో భాగంగా అడ్డు వచ్చినా కొన్ని మొక్కల శాఖలను తొలగించడం జరిగింది. కేవలం గ్రామ ప్రజల క్షేమం కోసం, అంటు రోగాల నివారణ కోసం రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీటిని మళ్లించినట్లు సర్పంచ్ అంజయ్య తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో జానకి రాములు ఇంటి ముందు ఉన్న కాలువ , కోట బురుజు నుంచి గంట పాండు ఇంటి వరకు ఉన్న కాలువ, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం ఇంటి నుంచి ముద్దం భాగ్యమ్మ ఇంటి వరకు ఉన్న కాల్వలను త్వరలో గ్రామ పంచాయతీకి రానున్న నిధులతో మరమ్మతులు చేయించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీలోనీ ప్రతి వీధిలో మురికి కాలువల నిర్మాణం చేపట్టి, అంతకుముందు గ్రామంలో ఎంపీడీవో సుజాత డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఏఈ వినయ్ మాట్లాడుతూ కొన్ని వీధులలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి రహదారిని వెడల్పు చేయడానికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ పుప్పాల కన్నయ్య, ముద్దం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులే మూలస్తంభాలు

*- అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలంటే వారి కృషి అత్యంత అవసరం*
*- ప్రజల విశ్వాసం పొందేలా పాలన సాగించాలని హితవు*
*- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి*



**కోదాడ,జనవరి19(నినాదం):**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులే మూలస్తంభాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం సర్పంచులకే ఉంటుందని, అందువల్ల అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలంటే వారి కృషి అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, గ్రామపంచాయతీలకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల విశ్వాసం పొందేలా పాలన సాగించాలని ఆమె హితవు పలికారు.సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మార్కెట్

### ఇంటర్నేషనల్ మార్కెట్ల నెగెటివ్ ఇంపాక్ట్.. నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్‌లు

అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు ఎదురుకావడంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాల్లో ముగిశాయి. త్రైమాసిక ఫలితాల్లో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించిన నేపథ్యంలో రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదే సూచీలపై ఒత్తిడి పెంచింది. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలుపని యూరోపియన్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఇవాళ ఉదయం 83,494.49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,570.35) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,898.31 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 324.17 పాయింట్ల నష్టంతో 83,246.18 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 90.91గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, ఐసీఐసీఐ, ఎటర్నెల్, టైటాన్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,667 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# కాలిఫ్లవర్‌ను వండుతున్నారా..?

**మనం ఆహారంగా తీసుకునే కూరగాయల్లో కాలిఫ్లవర్ కూడా ఒకటి. దీనిని గోబీ అని కూడా పిలుస్తారు. ఇది ఒక బహుముఖ కూరగాయ అని చెప్పవచ్చు. దీంతో కూర, పచ్చడి, ఫ్రై, పరాఠా, వడలు, పకోడి ఇలా అనేక రకాల వంటకాలు తయారు చేస్తూ ఉంటారు. కాలిఫ్లవర్ తో చేసే వంటకాలు ఏవైనా చాలా రుచిగా ఉంటాయి. రుచిగా ఉండడంతో పాటు కాలిఫ్లవర్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. అయితే కాలిఫ్లవర్ ను వండేటప్పుడు మనకు తెలియకుండానే చాలా తప్పులు చేస్తూ ఉంటామని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాలిఫ్లవర్ ను వండటం అంత సులభం కాదని దాని ఆకృతి, రుచి, అతిగా ఉడికించడం, పోషక విలువలను ప్రభావితం చేసే తప్పులు చేస్తూ ఉంటామని వారు తెలియజేస్తున్నారు. రుచితో పాటు పోష కాలు కూడా కావాలనుకుంటే కాలిఫ్లవర్ ను వండేటప్పుడు శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. కాలిఫ్లవర్ ను వండేట ప్పుడు చేయకూడని తప్పుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

**ఎక్కువ సమయం పాటు వేయిస్తే..**

కాలిఫ్లవర్ను కడిగిన తరువాత ఆరబెట్టాలి. చాలా మంది కాలిఫ్లవర్ ను కడిగి నేరుగా పాన్ లో వేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కాలిఫ్లవర్ వేగడానికి బదులుగా తడి కారణంగా ఆవిరి పడుతుంది. దీంతో కాలిఫ్లవర్ ముద్దగా అవ్వడంతో పాటు దాని ఆకృతిని, రుచిని కూడా కోల్పోతుంది. అలాగే ఈ ఆవిరి పోవడానికి దీనిని చాలా మంది ఎక్కువ సమయం పాటు వేయిస్తూ ఉంటారు. దీంతో దీనిలో ఉండే పోషకాలు కూడా పోతాయి. కనుక కాలిఫ్లవర్ ను కడిగిన తరువాత తడి పోయే వరకు ఆరబెట్టడం మంచిది. అలాగే కాలిఫ్లవర్ ను ఒకే రీతిలో ముక్కలుగా కట్ చేయాలి. ఒకటి పెద్దగా ఒకటి చిన్నగా కట్ చేయడం వల్ల అవి ఉడకడంలో తేడాలు వస్తా యి. కొన్ని ముక్కలు గట్టిగా ఉండడంతో కొన్ని ముక్కలు మెత్తగా అయిపోతాయి. ఇది కూర మొత్తం రుచిని పాడు చేస్తుంది. కనుక రుచి కోసం కాలిఫ్లవర్ ముక్కలను ఒకేరీతిలో కట్ చేయడం మంచిది.

**చివర్లో ఉప్పు చల్లితే..**

చాలా మంది కాలిఫ్లవర్ ను తక్కువ, మధ్యస్థ మంటపై ఉడికిస్తారు. మనం చేసే సాధారణ తప్పుల్లో ఇది ఒకటి. తక్కువ మంటపై వేయించడం వల్ల వగరు రుచి వస్తుంది. రుచిగా ఉండడంతో పాటు బంగారు క్రస్ట్ రావడానికి కాలిఫ్లవర్ ను ఎల్లప్పుడూ అధిక ఉష్ణోగ్రత మీద కాల్చాలి. అదే విధంగా కాలిఫ్లవర్ త్వరగా వేగడానికి చాలా మంది ముందుగానే ఉప్పు చల్లుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల వంట తేమగా, మెత్తగా అవుతుంది. ఇలా అస్సలు చేయకూడదు. వంటకం పొడిగా రావడానికి వంట మధ్యలో లేదా చివర్లో ఉప్పును చల్లాలి. ఇలా చేయడం వల్ల కూర క్రంచీగా ఉంటుంది. ఇక కాలిఫ్లవర్ వంట చేసిన వెంటనే వడ్డించకూడదు. వంట చేసిన కొంత సమయం తరువాత వడ్డించాలి. కూరను వండిన తరువాత కొన్నినిమిషాలు అలాగే ఉంచడం వల్ల సుగంధ ద్రవ్యాలు స్థిరపడి వంట రుచి పెరుగుతుంది.

**వంట చేసే ముందు వేడి నీటిలో ఉంచాలి..**

అలాగే చాలా మంది పాన్ పూర్తిగా వేడికాక ముందే కాలిఫ్లవర్ ను పాన్ లో వేసి వేయిస్తారు. ఇది కూడా మనం చేసే చిన్న తప్పుల్లో ఒకటి. ఇది కూర ఆకృతిని , రుచిని ప్రభావితం చేస్తుంది. పాన్ తగినంత వేడిగా అయిన తరువాతే కాలిఫ్లవర్ ను పాన్ లో వేసి వేయించాలి. అలాగే వంట చేసే ముందు కాలిఫ్లవర్ ను కట్ చేసి కొన్ని నిమిషాల పాటు వేడి నీటిలో ఉంచాలి. ఇలా చేయడం వల్ల దానిపై ఉండే దుమ్ము, మురికి, కీటకాలు తొలగిపోతాయి. ఇలా చేయడం వల్ల కాలిఫ్లవర్ తోచేసే వంటకాలు రుచిగా ఉండడంతో పాటు పోషకాలు కూడా పోకుండా ఉంటాయి.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేయండి - పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో ఎమ్మెల్యే మురళి నాయక్**

**మహబూబాబాద్ జనవరి 19 (నినాదం):**



సోమవారం పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలోని 9,10,15, 16, 21,25,27, 28, వార్డులలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడం జరిగింది అలాగే మునిసిపాలిటీలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలోనే మహబూబాబాద్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులకు గాను ప్రతి వార్డులో 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రోడ్లు మరియు సైడ్ కాలువలు నిర్మించడం జరుగుతుంది .అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క లబ్ధిదారుడికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అర్హులందరికీ కూడా సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేయడం జరిగింది . అలాగే సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు కాబట్టి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 25 వార్డులకు తగ్గకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ అలాగే వార్డు బాధ్యులు ఎండి జాకీర్ హుస్సేన్ నిమ్మల మాధవి, డోలి చంద్రకళ,డోలి సాయికిరణ్, నరేష్, రవి, రామ్మూర్తి, మైస శ్రీనివాస్,మున్సిపల్ అధికారులు, అన్ని వార్డుల బాధ్యులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ

**మిర్యాలగూడ జనవరి 19(నినాదం):**



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరాళ్లగ తయారు చేయటమే లక్ష్యంగా పనిచేస్తాం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు పట్టణ పేదరిక నిర్మూలణా సంస్థ – మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పట్టణంలోని స్వయం సహకారక సంఘం మహిళలకు వడ్డీలేని రుణాలు అందించడం.. మీ అందరి అన్నగా నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ప్రభుత్వం, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 గ్యాస్ సబ్సిడీ, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇలా అనేక సంక్షేమాలు మహిళలను, ఆర్థికంగా సామాజికంగా బలపరిచి వారు ఒక సమాజానికి దిక్సూచి గా తీర్చిదిద్దడం జరుగుతుంది అని అన్నారు. స్వయం సహకార సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వ భూమిలో ఒక భవనాన్ని నిర్మిస్తామని అన్నారు.మిర్యాలగూడ బస్టాండ్ నీ అతి త్వరలో డిజిటల్ బస్టాండ్ గా తీర్చిదిద్దెందుకు మంత్రి పొన్న ప్రభాకర్ సన్నాహాలు చేస్తున్నామని సంబంధిత అధికారులకు కూడా వారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బస్టాండ్ ఎదురుగానే ప్రభుత్వ స్థలంలో ఒక మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే ఆశీస్సులతో 5వ వార్డ్ అభివృద్ధి చేస్తా

**సేవకుడిగా పనిచేస్తా ఆశీర్వదించండి - గరిగే శోభారాణి శ్రీనివాస్**

**సుల్తానాబాద్, జనవరి 19 (నినాదం):**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆశీస్సులతో 5 వ వార్డు అభివృద్ధి చేసి చూ పిస్తానని వార్డు ప్రజలు ఆశీర్వదించాలని గరిగే శోభారాణి శ్రీనివాస్ కోరారు. ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే ఆశీస్సులతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని 5 వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడు గుతూ సమస్యలు తెలుసుకున్నాడు. ప్రజా సమ స్యలపై అవగాహన ఉందని, సమస్యల పరిష్కా రానికి సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. 5 వార్డు కౌన్సిలర్ గా నిండు మనసుతో ఆశీర్వదించండి, ప్రజల కష్టసుఖాలకు అందుబాటులో ఉంటూ, కనీ స సౌకర్యాలను కల్పించేందుకు కాకుండా, వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి19 (నినాదం)**

జిల్లాలోని ఆదర్శ పాఠశాల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తు హెచ్ టిటిపిఎస్ తెలంగాణ.సి.జి.జి. జి.వో.వి.ఇన్,వెబ్ సైట్ నందు నమోదు చేయాలని,ఏప్రిల్ 9 నుంచి విద్యార్థులు ప్రవేశ పరీక్ష కోసం హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. ప్రతి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతికి 100 సీట్లు,7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆయా ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని,ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు ఓసి విద్యార్థులు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ,ఎస్టీ దివ్యాంగులు ఈ.డబ్ల్యూ. ఎస్,విద్యార్థులు 125 రూపాయలు చెల్లించాలని,ఇతర వివరములకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంథనిలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**మంథని టౌన్ జనవరి 19 (నినాదం):**

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంథని పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కనబోయిన సురేష్ 54 స్వయం సహాయక సంఘాల వారికి రూ. 6,05,942 వడ్డీ లేని రుణాల చెక్కులను, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం సభ్యులకు అలాగే రేషన్ కార్డులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో ఉండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థిక పురోగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్, మెప్మా సీవో బి. లావణ్య, మెప్మా ఆర్పీస్, స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు

***జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష***



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి19 (నినాదం):**

జిల్లాలో ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహార చెల్లింపులు జిల్లా స్థాయిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వానికి పరిహార ప్రతిపాదనలు కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు.ఎస్సి,ఎస్టీ విద్యార్థులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్ షిప్ లకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునెలా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం పెండింగ్ ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతుల గురించి కలెక్టర్ రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్,ఆర్డీవోలు గంగయ్య,సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే మహిళలకు పెద్దపీట

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి - ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 19 (నినాదం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలకు పెద్దపీట వేసిందని,మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే విజయ రామ రావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 1,03,67,848=00 ఒక కోటి మూడు లక్షల అరవై ఎడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిద రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పంపిణీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి మున్సిపాలిటి కి 2023-24 మరియు 2024-25 సంవత్సరానికి విడుదలైన వడ్డిలేని ఋణాలు అలాగే 490 సంఘాలకు గాను అమౌంట్ రూ. 1,03, 67,848.00 (ఒక కోటి మూడు లక్షల అరవై ఎడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిద రూపాయలు) సంఘాల అకౌంట్లోకి విడుదల కావడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి మున్సిపాలిటి కి సంబంధించి 2024-25 మరియు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు లింకేజి లోన్స్: 315 సంఘాలకు గాను అమౌంట్ 49.21 (నలభై తొమ్మిది కోట్ల ఇరవై ఒక లక్ష్య రూపాయలు) ఇప్పియ్యడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి మున్సిపాలిటికి సంబంధించి ఫ్రీనిధి లోన్స్ 150 సంఘాలకు అమౌంట్:9.52.34 (తొమ్మిది కోట్ల యాభై రెండు లక్షల ముపై నాలుగు వేల రూపాయలు) అందిం చడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటి 2024-25 మరియు 2025-26, 36 కొత్త మహాళా సంఘాలు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మరియు ప్రమాద భీమా మరియు లోన్ భీమా కింద మొత్తం 34,65,950-00 (ముపై నాలుగు లక్షల అరవైఐదు వేల తొమ్మిది.వందల యాభై రూపాయలు అందించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం పై మహిళలకు ఇండివిసువల్ గ్రూప్ యూనిట్ల క్రింద కేటరింగ్ సర్వీసెస్, ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్స్, డైరీ ప్రాజెక్ట్స్, ఫ్యాన్సీ స్టోర్, సూపర్ మార్కెట్, సారీ సెంటర్స్ మరియు మొబైల్ క్యాంటిన్ మొదలగు వాటిలో ఉపాధి అవకాశం కల్పిస్తూ 124 సం ఘాల సభ్యులకు గాను రూ.409.69( నాలుగు కోట్ల తొమ్మి ది లక్షల అరవై తొమ్మిది వేలు రూపాయలు) ఋణాలు బ్యాంకు లింకేజి, ద్వారా లోన్లు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో గ్రామీణ, పట్టణ ప్రాంతంల్లో ఉన్న మహిళా సంఘాలకు సంబందించి దాదాపు రూ 3,100- కోట్ల రూపాయలు 2018-23 సంవత్సరం మధ్యలో గత ప్రభుత్వం జీరో,పావుల వడ్డీ డబ్బులు మహిళా సంఘాల ఇవ్వలేదని, మహిళా సంఘాలు నిర్వీర్యం అవ్వ డం జరిగిందని గుర్తు చేశారు. 2014-18 సంవత్సరంలో అధికారంలో ప్రభుత్వం మహిళా రుణాలు ఇవ్వకపోతే ఆనాడు రాహుల్ గాంధీ శంషా బాద్ లో మహిళా సంఘాలతో కలిసి మీటింగ్ పెట్టి నిరసన వ్యక్తం చేస్తే 2018 ఎన్నికల ముందు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ప్రభుత్వం ద్వారా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన మహిళల పేర్ల మీదనే ఇవ్వడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ.,రైతు సోదరిమనులకు 500/- రూపాయల బోనస్,రైతు రుణ మాఫీ మరియు రేషన్ కార్డులతో పాటు దేశంలో సన్న బియ్యం ఇస్తున్న రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలో జీరో వడ్డీ డబ్బులు ప్రభు త్వం అమలు చేసిందన్నారు. పెద్దపల్లి 490 సంఘాలకు సుల్తానాబాద్ మున్సిపాలిటీలో రూ 58,00,000/- లక్షలు మరియు పెద్దపల్లి రూ.1 కోటి 3 లక్షలు మన పెద్దపల్లి నియోజకవర్గంలోనే దాదాపు రూ.1,61, 00,000/- లక్షల రూపాయలను ప్రభుత్వం ఇవ్వడం చేయడం జరిగిందని అన్నారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మహిళా సంఘాల బీమ తో పాటు బతుకమ్మ చీరల పేరిట మహిళ లను నాసిరకం చీరలను ఇచ్చి అవమానించిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వారికి సమన్యాయం చేసేవిధంగా ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మున్సిపల్ అధికారులు మరియు నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమం లెక్కనే బిసి ఉద్యమాలకు సిద్ధమవ్వాలి

### బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్

### హాజరైన మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్‌నగర్, జనవరి 19 (నినాదం):** తెలంగాణ ఉద్యమం లెక్కనే బీసీల ఉద్యమానికి బీసీలంతా ఏకమై రాజ్యాధికారానికి సిద్ధం అవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ లో బీసీ జేఏసీ వేదిక ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని చదువుతోపాటు రాజకీయాల్లో బీసీలు రాణించాలని అన్నారు. బీసీ కులాలు అన్ని ఒక తాటిపైకి వచ్చి పోరాడితేనే హక్కులు దక్కుతాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బీసీల పోరాటం మరువలేమని గుర్తు చేశారు. అనంతరం క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు. జవహర్ నగర్ లో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలానే పూలే విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించాలని పేర్కొన్నారు. జవహర్ నగర్ లో పూలే విగ్రహం ఏర్పాటుకు పలువురు నాయకులు విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి ఆరచవతీతీచస్ జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ వేణు, మారోజు సోమాచారి, జవహర్ నగర్ ఉద్యమకారుల అధ్యక్షులు సుధాకర్ చారి, ప్రసాద్, రాజు యాదవ్, శ్రీరాములు, నరసింహారావు, రమేష్ బాబు, కృష్ణ, సురేందర్, దేవేందర్, యాక చారి, మల్లేష్, పుల్లయ్య చారి, హనుమయ్య, సత్యనారాయణ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ధర్నా



**అల్వాల్, జనవరి 19 (నినాదం):** అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు. పనికిరాని ప్రజావా ప్రజల ప్రజావాణి, అవినీతి అంతం బిజెపి పంతం అంటూ ప్లే కార్డులతో ప్రజల సమస్యలపై ధ్వజమెత్తారు ముఖ్యంగా కొత్తచెరువు ,చిన్నరాయన చెరువు లు గుర్రపుడెక్కతో నిండిపోయి దోమల బెడద ఎక్కువైందని, కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నావని, అంతర్గత రోడ్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రజా సమస్యలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, మూడు డివిజన్ల అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి మరియు దండుగుల వెంకటేష్, శేఖర్, నిమ్మ కృష్ణారెడ్డి ,మురళీకృష్ణ, లక్ష్మణ్, వినయ్ శంకర్, బాబి, అనిల్ యాదవ్, మాచర్ల శ్రీనివాస్, సాయి ప్రసాద్, మొయి సుజాత , టి సుజాత, కరుణ శ్రీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర) శ్రీ ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం కమిటీ వారు శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్ది బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణ మా ప్రాధాన్యత

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్



**వికారాబాద్, జనవరి 19(నినాదం):** జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్ అధికారుల వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు , జిల్లా ఏ ఆర్ విభాగం, హోం గార్డులకు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యాన్ని, దృఢత్వాన్ని నింపడమే ఈ మెగా శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం సిబ్బందికి ఈసీజి, రక్తపోటు, షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ బి ఎం ఐ హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ స్త్రీ రోగ నిపుణులు, ఆర్థోపెడిక్ కీళ్ల వ్యాధి నిపుణులు, కార్డియాలజిస్ట్ గుండె సంబంధిత నిపుణులు, డెంటల్, కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం సిబ్బందికే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాక, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం, అనే సూక్తి పోలీస్ వృత్తిలో ఉన్నవారికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించకూడదని, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత విశ్రాంతికి సమయం కేటాయించాలని తెలిపినారు. కేవలం జబ్బు పడినప్పుడు మాత్రమే కాకుండా, ఇలాంటి ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో రాబోయే తీవ్ర అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ గారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి, డిఆర్‌సిబి డీఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్,కంటినెంటల్, డాక్టర్ అగరర్వాల్, మాక్స్ విషన్, శ్ సాయి డెంటల్ ల డాక్టర్ లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ గారు, పలువురు సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి





### రెవెన్యూ అధికారి హరిప్రియ ఆదేశం

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 19 (నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ (67) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని డిఆర్ఓ అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖల వారు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బం దిని కేటాయించాలన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 19 (నినాదం):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే. జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా చర్చించిన అంశాలుమచ్చ బొల్లారం డివిజన్‌లోని ఆల్వాల్ హై టెన్షన్ డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి.7 కాలనీలకు సంబంధించిన ట్రంక్ మెయిన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

**వివిధ డివిజన్లలో బాక్స్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి.**

చెరువుల పరిరక్షణ, ఆధునీకరణ చేపట్టి, చెరువుల్లో ఏర్పడిన గుర్రపు డెక్కను తొలగించి దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఎక్స్టెన్షన్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణం, బండ చెరువు, మిర్జాలగూడ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం కోసం స్టార్మ్ డ్రైన్ నిర్మాణం,ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని సత్తిరెడ్డి కాలనీ నుంచి లక్ష్మీనగర్‌కు వెళ్లే బాక్స్ డ్రైన్ పనులను పూర్తి చేయడం, ఆల్వాల్–మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో స్మశాన వాటికల అభివృద్ధి,వెంకటాపురం డివిజన్‌లోని శివనగర్ డ్యామేజ్ రోడ్డు పనులను పూర్తిచేయడం, అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాల్స్‌ను పూర్తి చేయడం వంటి పలు అభివృద్ధి పనులపై చర్చించారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమస్యలను నిరంతరం సమీక్షించేందుకు నెలకు ఒకసారి జోనల్ కమిషనర్ గారితో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించగా, జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, ఉస్మాన్, ఉపేందర్, వెంకటేష్, సురేష్, జనార్దన్, యాదగిరి సంపత్ యాదవ్, బాలకృష్ణ, బాచి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దోమల గురించి ఫిర్యాదులు



**అల్వాల్, జనవరి 19 (నినాదం):** ఆనంద్ రావు నగర్ కాలనీ వాసులు డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కాలనీస్ కి సంబంధించిన పలు అంశాలను ప్రజావాణి లో డీసీ కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా చినరాయుని చెరువు సమీపంలో మా కాలనీ ఉండటంతో దోమల బెడద తీవ్రంగా ఉందని గుర్రపుడెక్కును తొలగించి కాలనీ వాసులకు దోమల బాధల నుండి రక్షించాలని వినతిపత్రం అందజేశారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించండి

- జనరల్ సెక్రెటరీ మంద లక్ష్మీనారాయణ



**జవహర్‌నగర్, జనవరి 19 (నినాదం):** బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ 2 లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు దాతలు, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు ఉదారత చాటుకోవాలని ఆలయ అభివృద్ధి సొసైటీ జనరల్ సెక్రెటరీ మంద లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పురాతన వైభవం ఉట్టిపడేలా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని కమిటీ నిర్ణయించిందని,ఈ మహాత్కార్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. భగవంతుడి సేవలో తరించే భాగ్యం అందరికీ దక్కదని, దాతలు ముందుకు వచ్చి ఆలయ విస్తరణకు, భక్తుల వసతుల కల్పనకు తమ వంతు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జవహర్ నగర్ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు స్పందించి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు లేదా సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. స్వామివారి కృపతో మరికొంత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేవాలయ శోభను పెంచేందుకు తోడ్పడతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ మాక్స్ పరిశ్రమ ఘటనలో పాత యాజమాన్యం పాత్ర

### దర్యాప్తు చేపట్టి దోషులను శిక్షించి, కార్మికులకు న్యాయం చేయాలి

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ డిమాండ్




**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో గత డిసెంబర్ నెలలో జరిగిన భారీ దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి, కార్మికులకు న్యాయం చేయాలని, కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు మండల కమిటీ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ గత నెలలో సూపర్ మ్యాక్స్ పరిశ్రమలో భారీ దొంగతనం జరిగి దాదాపు 20 కోట్ల మిషనరీని దొంగిలించడం జరిగిందన్నారు. పోలీసులు చేపట్టిన దర్యాప్తులో భాగంగా జీడిమెట్ల పోలీసులు మిషనరీని హిమాచల్ ప్రదేశ్ కు తరలించారని, దొంగిలించబడ్డ మిషనరీ హిమాచల్ ప్రదేశ్ లో ఉన్నట్టు గుర్తించి సీజ్ చేసి జీడిమెట్లకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి మిగతా వారి కోసం గాలిస్తున్నామని అంటున్నారని, ఎన్సీయల్టీ ఆధీనంలో ఉన్న కంపెనీలో ఇంత పెద్ద భారీ దొంగతనం జరగడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎలాంటి పేపర్లు లేకుండా లారీలలో మిషనరీని హిమాచల్ ప్రదేశ్ వరకు తరలించు కెళ్లడం అంత సులభం కాదని దీని వెనక పాతయాజమాన్యం మల్హోత్ర పాత్ర గురించి కూడా లోతుగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్సీయల్టీ ఆధీనంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ఉండగా వాళ్లకు తెలయకుండా లారీలకు లారీలు మిషనరీని తరలించుక పోవడం అంటే కచ్చితంగా కార్మికులకు అన్యాయం చేసే కుట్రగా సిఐటియు భావిస్తుందన్నారు. సూపర్ మాక్స్ కంపెనీ యూనియన్ నాయకులు జేఏసీగా ఏర్పడి కార్మికులకు న్యాయం చేయాలని, మూడు సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతా ఉంటే ఎన్సీయాల్టి ఆధీనంలో ఉన్న కంపెనీలో కార్మికులకు రావాల్సిన వేతనాలు చెల్లించకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా కంపెనీలో ఉన్న మిషనరీని దొంగ చాటుగా పక్కా ప్లాన్ ప్రకారం వారాలు వారాలు కంపెనీలో మాకాం వేసి దొంగిలించి తీసుకుపోతుంటే. ఎన్సీయల్టీ అధికారులకు తెలియకుండా ఉందంటే ఆలోచించాలన్నారు. సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు నాయకత్వం అండగా ఉంటుందని వివరించారు.

# చిరు ప్రాయం- పదునైన వ్యూహం

### చదరంగం పోటీలలో గొప్ప విజయాలు

### తన ఎత్తుగడలతో పావులను పరుగెత్తిస్తోంది

### ప్రత్యర్థులకు ఓటమి భయాన్ని చూపుతూ గేమ్ చేంజర్‌గా నిలుస్తోంది చిన్నారి షేక్ షాజ్వా

### చదరంగం గేమ్ చేంజర్ షేక్ శాజ్వాను అభినందించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్‌లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగించే షేక్ సాజిత్, షేక్ ఘోరీ ల కూతురు షేక్ షాజ్వా (6). సికింద్రాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో యూకేజీ చదువుతోంది. చిన్నప్పటి నుంచి చెస్ (చదరంగం) ఆటపై ఉన్న ఆసక్తితో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తన ప్రతిభను చూపుతూ సుమారు 80 మెడల్స్ గెలిచి అందరిచే ఔరా అనిపించింది. ఇటీవల అస్సాం లో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ (అండర్ -7) ఛాంపియన్ షిప్ 2025 లో పాల్గొని విజేతగా నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్ గాను, జాతీయ స్థాయిలో 9వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం చింతల్ లోని బిఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిద్ ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువగా లిటిల్ ఛాంపియన్ షేక్ షాజ్వా ను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చిన్నారి షేక్ షాజ్వా ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధించాలని ఆశీర్వదించారు. చెస్ క్రీడా పోటీల్లో షేక్ షాజ్వా మరింత ఉత్తమ ఫలితాలను సాధించుటకు కావలసిన నైపుణ్యతను పెంపొందించుకొనుటకు శిక్షణను పొందాలన్నారు. చిన్నారి షేక్ షాజ్వా ఉజ్వల భవిష్యత్తుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో తన మేధాశక్తిని, క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకుంటూ యంగ్ గ్రాండ్ మాస్టర్ గా గెలవాలన్నదే తన లక్ష్యమని షేక్ షాజ్వా ఎమ్మెల్యే కు తెలియజేశారు.

# చెరువులు.. మన రైతులకు ఆదేరువులు

### నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం

### టీఆర్పిఎస్ అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని






**జవహర్‌నగర్, జనవరి 19 (నినాదం):** చెరువులే మన తెలంగాణ రైతులకు ఆదేరువులని ఆ చెరువులను నిర్లక్ష్యం చేస్తే.. భవిష్యత్ తరాలు మనను క్షమించవనీ తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని పేర్కొన్నారు. చెరువులే వ్యవసాయానికి జీవనాధారమని వాటిని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రపాల భవాని సత్యనారాయణ అన్నారు చెరువులను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం 12వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు మిత్రుల సహకారంతో 12వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. 12వ విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన నాగారం డివిజన్ రాఘవేంద్ర కాలనీకి చెందిన బార్ల జంగారెడ్డి, తోట లక్ష్మీకాంతరావులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం సుమారు 100 మంది వరకు అన్నదానం అందిస్తున్నామని మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి మాకు సహకరిస్తే మరింత ఎక్కువ మందికి అన్నదానం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అంబాల విష్ణు, కోశాధికారి చిక్కుడు నరసింహ, ఎం డి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత





### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, జనవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్ లోని శ్రీ మల్లన్న, ఎల్లమ్మ తల్లి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ శబ్బీపూర్ రాజు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ, మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

## జిల్లా స్థాయి పాఠశాల తనిఖీ బృందం అధికారి సతీష్ ప్రకాష్



**మహాముత్తారం, జనవరి 19(నినాదం):** పాఠశాలలో మెరుగైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లాస్థాయి పాఠశాల తనిఖీ బృందం అధికారి, హెచ్ఎం వి. సతీష్ ప్రకాష్ సూచించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన బృందం సోమవారం మహముత్తారం మండలం ములుగు పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసింది. తనిఖీ సందర్భంగా తరగతి గదుల్లో పాఠ్యాంశాల బోధన, పరిపాలనా రికార్డులు, పర్యావరణ స్వచ్ఛత తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి, ఉపాధ్యాయులకు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా బోధన పద్ధతుల్లో నూతనత తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు సురేష్, తిరుపతి,ప్రభాకర్ రెడ్డి తిరుమల్ రెడ్డి, శ్రీధర్, రాజు,రమేష్, రాంధన్, ములుగు పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివరావు ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, అనిల్ సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి,పెనుకుల యాదగిరి, ఎస్ చంద్రకళ సుధాకర్ రెడ్డి వెంకటేష్, వెంకటేష్ బాపు రెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుని కుటుంబానికి అండగా ఉంటాం

## రూ.15000 ఆర్థిక సహాయం - వర్ధంతి సభలో ఘన నివాళి

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నేత కొండ ఉప్పలయ్య



**డోర్నకల్/మరిపెడ జనవరి 19(నినాదం)** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జాంపల్లి బాలరాజు కుటుంబానికి సంఘం అండగా ఉంటుందని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు )జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య తెలిపారు.సోమవారం బురహానుపురం గ్రామంలో ఆయన 10వ రోజు దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అంతేగాక తోటి కార్మికులు ఆ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించడానికి రూ:15000/– అందించి కుటుంబానికి భరోసాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పెద్ద బోయిన వీరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పి శ్రీనివాస్, గ్రామ నాయకులు సైదులు,నాగరాజు ,రాంబాబు, వెంకన్న ,సోమయ్య,వెంకటయ్య, నవీన్ ,సునీల్, నాగరాజు, కృష్ణ ,వీరయ్య ,పరుశరాములు, దర్గయ్య, చంద్రయ్య, తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క



**మహబూబాబాద్, జనవరి.19(నినాదం):** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన రాజు, మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.హెచ్.ఎస్.ఓ. మరియన్న , మెప్మా అధికారి విజయ, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**మహబూబాబాద్/డోర్నకల్/పాలకుర్తి జనవరి 19 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లాలో విస్తృతంగా జరిగింది ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల




మేరకు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బందితో కలిసి స్వయం సహాయక బృందాల సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది, డోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు తొర్రూరులో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, కేసముద్రంలో ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత అన్ని విభాగాల అధికారులు కలిసి పాల్గొన్నారు. మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు లలో (947) ఎస్ఎస్జీ బృందాలకు రూ 3 కోట్ల,28 లక్షల, 26వేల, 274, రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలలో ప్రత్యేక అధికారులు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, స్వయం సహాయక బృందాల మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను అభివృద్ధి చేయండి

## కలెక్టర్ బడుగు చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి జనవరి 19 (నినాదం ):** నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ప్రజలకు మెరుగైన పాలన అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరా రు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం టిటిడిసి లో నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మొదటి విడత శిక్షణను నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల లోని మండలాలు, అలాగే తుంగతుర్తి ని యోజకవర్గంలోని శాలిగౌరారం మండల సర్పంచ్ లకు 5 రోజుల పా టు ఇవ్వనున్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ నూతన సర్పంచులకు శుభా కాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజలు స ర్పంచులకు కల్పించిన ఒక గొప్ప అవకాశం అని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు అభివృ ద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందు తుందని అన్నారు. గ్రామాలలో ప్ర జాసమస్యలు తీర్చడంలో,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లో సర్పంచులది కీలకపాత్ర అని అ న్నారు. చట్టపరంగా సర్పంచుల హ క్కులు, బాధ్యతలు, వివిధ ప్రభు త్వ పథకాల వివరాలు సమగ్రంగా తెలుసుకొని ప్రజలకు సుపరిపాలన అందించాలని నూతన సర్పంచ్ ల తో కోరారు.5 రోజుల శిక్షణా కార్యక్రమంలో అ న్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించ డం జరుగుతుందన్నారు. సర్పంచు లు మంచి నడవడికతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారికి దక్కిన పదవి కాలాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి మా ట్లాడారు. డిప్యూటీ కమిషనర్ కె. అనిల్ కుమార్, హైదరాబాద్ ట్రై నింగ్ సెంటర్ హెడ్ డి. రా ఘవేంద్ర రావు, డిపిఓ శంకర్ నాయక్, జెడ్పి సీఈవో శ్రీనివాస రావు, డిఆర్డిఓ శే ఖర్ రెడ్డి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధి కా రి చోల్లేటి ప్రభాకర్, తదితరులు ఉ న్నారు

# మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తుంది

## రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 19( నినాదం) :** మహిళలు స్వయం శక్తితో పైకి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 11.38 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు చెక్కులను అందజేశారు. అంతేకాక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. నల్గొండ సమీపంలోని ఎస్ఎల్బీసీ వద్ద 5 కోట్ల రూపాయలతో రెండు ఎకరాల విస్తీర్ణంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలతో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తుండగా, ప్రభుత్వమే స్థలం ,రుణాలు మంజూరు చేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇన్నలు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పిల్లలను బాగా చదివించుకోవాలని,చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని, ఎవరైనా ఆర్థిక స్తోమత లేక పెద్ద పెద్ద చదువులు చదివించలేకపోతే తనను సంప్రదిస్తే సహకారం అందిస్తానని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బొట్టుగూడా పాఠశాలను 13 కోట్ల రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలకు మించి అన్ని హంగులతో తీర్చి దిద్దుతున్నామని, త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐటిపాములలో 50 లక్షల రూపాయలు వెచ్చించి 50 మంది మహిళలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయించామని, దాని ద్వారా వారు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే వరకు వారి వెంటే ఉంటామని మంత్రి వెల్లడించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, జై శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డ. పట్టణ స్లం ఫెడరేషన్ అధ్యక్షురాలు జయమ్మ, లావణ్యలు ,మెప్మా పీడీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,జనవరి19(నినాదం):** కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్నేని కమిటీ చైర్మన్ గా యువత అభిమానం పొంది యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు అభినందనీయులన్నారు. యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్నేని బాబు కుసుమ, ఎర్నేని నిర్మల, రావెళ్ల కృష్ణారావు, మాజీ కౌన్సిలర్ కాజా, మైలర్ శెట్టి భాస్కర్, మునగాల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీను, మాజీ కౌన్సిలర్ కోటిరెడ్డి, లైటింగ్ ప్రసాద్ పాల్గొన్నారు..

# బీఆర్ఎస్ పార్టీ వెంటే మరిపెడ పట్టణ ప్రజలు

## ప్రజా పాలనలలో ప్రజలను పట్టించుకున్న వారే లేరు - పారిశుద్ధ్య పనులు సైతం చేయించలేని అసమర్థత - అందుబాటులో ఉంటే అవస్థలు తెలిసేది... అప్ డౌన్ నేతలకు ఏం తెలుసు...?? :మాజీ మంత్రి రెడ్యానాయక్



**డోర్నకల్/మరిపెడ జనవరి 19(నినాదం)** నియోజక వర్గంలో మేజర్ గ్రామ పంచాయతీలు గా ఉన్న డోర్నకల్, మరిపెడలను పురపాలక కేంద్రాలు గా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ఏర్పాటు చేశానని...రూ కోట్లు మంజూరి చేయించి సుస్థిర ప్రగతి పనులు చూపించినట్లు మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ స్పష్టం చేశారు.సోమవారం డోర్నకల్ నియోజక వర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ విజ్ఞత కలిగిన ప్రజలు అందుబాటు లో ఉండేది ఎవరు అభివృద్ధి చేసేది ఎవరో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.గత ఐదేళ్ల కాలంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నిత్యం పరిశుద్ధ్య పనులు నిర్వహించి దుర్గంధం లేకుండా చర్యలు తీసుకున్నామని దోమల నివారణ తో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రజా పాలన వచ్చిన గత రెండేళ్ల కాలంలో కాలనీల్లో సైడ్ డ్రైనేజీ పూడికతీత ను నోచుకోవడం లేదన్నారు. నిత్యం జనవర్ధకంగా ఉండే రామ విలాస్ వీధి ఎంత దుర్గంధంగా మారిందో చూస్తే బాధ కలుగుతుందని విచారం వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతి లో భాగంగా స్థానికంగా నర్సరీల ఏర్పాటు, ప్రకృతి వనం,కాలనీలలో హరితహారం జాతీయ రహదారి పొడవున కాంతులీనే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని నేటి ప్రజాపాలన లో నెల కొన్న అసమర్థత పనితీరు ప్రజలు పరిశీలన చేయాలని కోరారు. అందుబాటు లో ఉంటే సమస్యలు తెలుస్తాయని అప్ అండ్ డౌన్ చేసే నాయకులకు కనీసం పరిశుద్ధ్య సమస్యలు సైతం పట్టడం లేదన్నారు.పురపాలక లో మరోసారి బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఆదరించి గెలిపించాలని మన పాలన పరాయి పరం కావద్దని రెడ్యా నాయక్ కోరారు. కార్యక్రమంలో మాజీ ఓడీసీ ఎంఎస్ కుడితి మహేందర్ రెడ్డి, గుగులోతు వెంకన్న,జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు,తేజవత్ రవీందర్ నాయక్,

ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా, బోడ రూప్లనాయక్,పానుగోతు వెంకన్న, జాటోత్ బాలాజీ,దిగజర్ల శ్రీనివాస్, సయ్యద్ లతీఫ్,మాక్సుద్, బయ్యా చిన బిక్షం, ఉపేందర్, ఉప్పల సతీష్, మాచర్ల భద్రయ్య, పరశురాములు, మీరా హుస్సేన్, బాధవత్ హత్తిరాం నాయక్, రాందాస్, మహిపాల్ రెడ్డి, గంట్ల శ్రీనివాస్ రెడ్డి నాగమణి, బానోత్ వేంకన్న తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పూర్వ 1992-93 విద్యార్థుల సమ్మేళనం

**డోర్నకల్/మరిపెడ జనవరి 19(నినాదం)** జడ్పీహెచ్ఎస్ ఎల్లంపేట 92–93 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మేడారంలో వారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ క్రమంలో వారి క్లాస్మేట్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండా సర్పంచ్ గా గెలుపొందిన జరుపుల కాలు నాయక్, వారి క్లాస్మేట్ గండి.పరమేశ్వర్ మాతృమూర్తి ఎల్లంపేట సర్పంచ్ గాఎన్నికైన గండి.రాధమ్మ, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వరవీరా ఫౌండేషన్ చైర్మన్ మక్కా అంజన్ గౌడ్, ఎలక్ట్రిసిటీ డిఈ కంచనపల్లి ఉపేందర్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, గండి సంధ్యారాణి, దుండి వీరన్న మాట్లాడుతూ బాల్య తండా ఎల్లంపేట గ్రామపంచాయతీ లను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని, రాజకీయాలకతీతంగా పరిపాలన కొనసాగించాలని వారిని కోరారు. ఇటీవల ప్రగతి సాధించిన వారి క్లాస్మేట్ కుటుంబ సభ్యులైన టి సుజాత ఉపాధ్యాయులుగా, పోడేటి నవ్య డాక్టర్ గా, కంచనపల్లి డాక్టర్ గా స్వేచ్ఛ పగిండ్ల గగన సింధు,నందిత రూపిని , జరుపుల సంగీత, గండి మనోజ్, పన్నెపూర్తి సాయి లు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, ఉర్లకొండ సంధ్య ఆరోగ్య విభాగంలో గండి నవనీత్ పత్రికా రంగంలో, ప్రతాపని భాను ప్రకాష్ బ్యాంకింగ్ లో ప్రతిభ కనబరుస్తున్న సందర్భంగా వారిని కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి తోటి స్నేహితులు మాజీ సర్పంచ్ అజ్మీరా హోలీ, గండిఅశోక్,గండి శోభన్,పగిండ్ల లక్ష్మయ్య, ఫోడేటి వెంకన్న,భూక్య బావ్ సింగ్ బానోతు జగన్,ఉర్లుగొండ వెంకన్న, ఊర్లుగొండ శోభన్, పొన్నెపూర్తి మల్లయ్య బానోతు లక్ష్మణ్ కుందనపల్లి మోహన్ రావు, భూక్య శ్రీరాములు,గండి రవీందర్, బానోత హాలు, జయమ్మ, చిన్ని, పద్మ లక్ష్మి,అలివేలు,గోవిందమ్మ,కనకతార, తదితరులు పాల్గొన్నారు.

# జె ఎన్ టి యు ఇంజనీరింగ్ కాలేజీ లో రోడ్డు భద్రత మాసోత్సవాలు




**మహబూబాబాద్ జనవరి 19(నినాదం):** సోమవారం పట్టణంలోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు, పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ & పోలీసులు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డి ఎస్ పి తిరుపతి రావు అన్నారు ఈ కార్యక్రమంలో సి ఐ మహేందర్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**నర్సంపేట జనవరి 19 (నినాదం) :** నర్సంపేట పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వడ్డీ లేని రుణాలు రూ.1 కోటి 61 లక్షల విలువైన చెక్కును ఎంపీ బలరాం నాయక్ , ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంపిణీ చేశారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకి చీరలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు 1 కోటి 61 లక్షల విలువైన వడ్డీని మహిళల ఖాతాల్లో నేటి నుండి జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ మహిళా ప్రభుత్వ ఆర్థిక సహకారం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు.ప్రతీ మహిళా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ రుణాల సహాయంతో ప్రతీ నెల ఎంతో కొంత సంపాదించుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నర్సంపేట పట్టణ మహిళా సంఘాల సభ్యులకు 15 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , మెప్మా పీడీ రేణుక,మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసిల్దార్ కు డిప్టేషన్

**మహాదేవపూర్ జనవరి 19, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు వింగు లోకి డిప్యూటేషన్ వేశారు. మంగళవారం ఆయన మహాదేవపూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి రిలీవ్ అయ్యారు. అతని డిప్యూటేషన్ వెనుక రాజకీయ ఒత్తిడిలు ఉన్నట్లు మండల కేంద్రంలో చర్చ కొనసాగుతోంది.



# నర్సంపేట సీఐగా ఎం. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

**నర్సంపేట జనవరి19(నినాదం) :** నర్సంపేట పట్టణ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎం.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తానని, నేరాల నియంత్రణతో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళా సంఘాల సభ్యులు రుణాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**భైంసాలో మెప్మా సంఘాలకు 92లక్షల 62 వేల 329 రూపాయల రుణాలను అందజేసిన ఎమ్మెల్యే**



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి19.(నినాదం):** మహిళ సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మె ల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.సోమవారం భైంసా మున్సిపల్ కార్యా లయం లో మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 92, 62,329 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన సందర్భంగా మాట్లాడారు.బ్యాంక్ అప్పుల ను చెల్లిస్తూ అధికంగా రుణాలను తీసుకుంటు ఆర్థిక అభివృద్ధి సాధించాలని చెప్పారు. సంఘాల సభ్యులు రుణాలను చెల్లిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీ లను సద్విని యోగం చేసుకోవాలన్నారు.. అనంతరం సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నా ఉద్దేశ్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణా లను అందిస్తుందన్నారు.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన మాజీ కౌన్సిలర్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 19.(నినాదం):** నిర్మల్ పట్టణంలో (13వ వార్డ్) శాస్త్రీనగర్ కాలనీ తాజా మాజీ కౌన్సిలర్ తులసి నర్సగౌడ్ తో పాటు కాలనీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిర్మల్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరేసేవిధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మహేశ్వర్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, BJYM జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**పెద్దపల్లి లో బ్లాక్ స్పాట్స్ పరిశీలన - ప్రమాదాల నివారణపై చర్యలు**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 19 (నినాదం)**
ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ అన్నారు. సోమవారంరామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారనే ప్రధాన లక్ష్యంగా సురక్షితంగా గమ్యస్థానాలకి ప్రతి ఒక్కరు చేరుకోవాలని ఉద్దేశంతో అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి, అప్పన్నపేట, గొల్లపల్లి–ఎక్స్ రోడ్ మరియు పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌ను పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ వంశీ హెచ్.కే.ఆర్ హైవే అథారిటీ సిబ్బందితో కలిసి సందర్శించారు. జరిగిన ప్రమాదాల గల కారణాలపై విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను అధ్యయనం చేసి, భవిష్యత్తులో ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. రోడ్డు మార్కింగ్‌లు, సైన్‌బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు,లైటింగ్ వంటి భద్రతా చర్యలను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు.రోడ్డు భద్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి19 (నినాదం)** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించా లని సంబంధిత అధికారు లను అదనపు కలెక్టర్ డి. వేణు ఆదేశించారు.సోమ వారం ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా అదనపు కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దర ఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్య తనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన చీకటి పోచాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.శ్రీలత, గత పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాస్ నిధుల దుర్వినియోగం చేశారని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తప్పవు

**: సీపీ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని, జనవరి 19 (నినాదం) :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ స్పాట్లను సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక వ్యక్తి జీవితంతో పాటు అతని కుటుంబ భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని అన్నారు.ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి సెంటర్ బ్లాక్ స్పాట్‌ను సీపీ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌లతో కలిసి పరిశీలించారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలకు
# అధిక ప్రాధాన్యత

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 19 (నినాదం):**
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్.పి. నితికా పంత్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య లతో కలిసి హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపడుతుందని, సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి, 500 రూపాయలకే రాయితీ సిలిండర్, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లాలో విద్య, వైద్య అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాసన మండలి సభ్యులు దండే విట్టల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేసిన జిల్లా మంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామన్నారు. సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి 18 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 35 కోట్ల రూపాయలతో పట్టణానికి త్రాగునీరు కొరకు నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. కాగజ్ నగర్ లో, కౌటాల మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందు కాగజ్ నగర్ కు విచ్చేసిన మంత్రికి ఎస్ పి ఎం అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి గౌరవ వందనం అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**ప్రమాదాలు నివారించడమే లక్ష్యం - హెల్మెట్ సీటుబెల్ట్ తప్పనిసరి - పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి**



**మంథని జనవరి 19( నినాదం)**
రోడ్ భద్రత మనందరి బాధ్యత అని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు.సోమవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి మంథని ప్రాంతంలో ఉన్న స్పాట్లను సందర్శించి, ప్రజలు వాహనదారులతో మాట్లాడి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" కార్యక్రమంలో భాగంగా బ్లాక్ స్పాట్ల ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరుకునేలా ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి సారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్లకుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు . ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు. సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, మంథని ఎస్సై రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

***13 డివిజన్ అభ్యర్థిగా కటుకు స్వాతి ప్రవీణ్ ను ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి***



**గోదావరిఖని, జనవరి 19 (నినాదం) :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. తాజా మాజీ కార్పొరేటర్ రాకం లత,వేణు ఆధ్వర్యంలో కటుకు స్వాతి,ప్రవీణ్ దంపతులతో పాటు సుమారు 100 మంది డివిజన్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ 13వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి లభిస్తున్న ఆదరణను చూస్తే రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయేది ఎవరో స్పష్టంగా తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి,నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నూనె కొమురయ్య , పర్లపల్లి రవి, బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి పాల్గొన్నారు

## దివ్యాంగుల ఆటో ప్రయాణానికి ఆర్థిక సహాయం

***అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు***



**సుల్తానాబాద్, జనవరి 19(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని దివ్యాంగుల పునరావస కేంద్రం లోని వికలాంగులను వారి ఇం టి వద్ద నుండి దివ్యాంగుల సెంటర్కు తీసుకువచ్చి, సాయంత్రం ఐదు గంటలకు ఆటోలో దివ్యాం గుల ఇంటి వద్ద వదిలి వెళ్ళటానికి ఆటో ప్రయాణ చార్జికి పట్టణానికి చెంది న రిటైర్డ్ హెడ్మాస్టర్, సా మాజికవేత్త అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు ముందుకు వచ్చి ఖర్చులు భరించారు. ఈ సందర్భంగా ఆటో ఖర్చులను వారికి అం దించారు.

## గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష - నూతన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి19 (నినాదం)**
నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు,వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సం,రాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్ లు అర్థం చేసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు,పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు,బడ్జెట్ రూప కల్పన,పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని,వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి,గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన,గ్రామంలో నూతన నిర్మాణాలకు,లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు,బిల్లుల నమోదు, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.







## నూతన సర్పంచులు ప్రజాసంక్షేమమే
# ధ్యేయంగా పని చేయాలి

**నిర్మల్ ప్రతినిధి,(బాసర) జనవరి19.(నినాదం):**
సోమవారం బాసర ఐఐఐటీ సమావేశ హాల్లో నూతనంగా ఎన్నికైన భైంసా, లోకేశ్వరం మండలాల సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచ్‌లు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచ్‌లు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేలా చూడాలని సూచించారు. సర్పంచ్‌లకు అవసరమైన సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో అధికారులు తెలియజేసే అంశాలను శ్రద్ధగా విని, తమ విధులపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లను వారి విధులు, బాధ్యతలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ తుంగలో తొక్కిన కాంగ్రెస్

***బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్***



**మంథని, జనవరి 19 (నినాదం)**
కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కి బీసీల గొంతును తడిగుడ్డతో కోసిందని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ విమర్శించారు.సోమవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్నందుకు నిరసనగా శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల ఎన్నికల్లో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంథాను మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరా వృతం చేసిందని అన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 31 శాతం రిజర్వేషన్లు కల్పించడం దుర్మార్గమన్నారు. 11 శాతం ఉన్న ఓసీలకు 61 శాతం రిజర్వేష న్లు కల్పించడం అగ్రవర్ణాల కుట్ర అని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ జోక్యం చేసు కొని రిజర్వేషన్లు సరిదిద్దాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రాన్ని అగ్ని గుండం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెంద్యాల రామ్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జి తోట రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండోజు ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి తగరం శంకర్ లాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్, కాకర్ల పల్లి సర్పంచ్ కొమురయ్య, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు పుట్ట ముఖేష్, ఓదెలు, పుప్పాల తిరుపతి, పిల్లి సత్యం, బోనాల నరేందర్, పోలు కనక రాజు, మిర్యాల శ్రావణ్, వేముల లక్ష్మయ్య, సమ్మయ్య, మాచిడి సత్యనారాయణ గౌడ్, అనిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎస్ఐ అనూష



**గోదావరిఖని, జనవరి 19 (నినాదం) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్,అలైవ్ క్యాంపెయిన్–2026లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ అనూష ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ టర్నింగ్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూష మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని హెచ్చరించారు. రాంగ్ పార్కింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అవకాశం ఇవ్వండి.. అక్కున చేర్చుకోండి : బొల్లు రమేష్

**46 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా మీ ముందుకు**

**గోదావరిఖని, జనవరి 19 (నినాదం) :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రానున్న ఎన్నికల్లో 46వ డివిజన్ ఎస్సీ జనరల్‌గా ఖరారవడంతో స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో ఆ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా బొల్లు రమేష్ బరిలోకి దిగనున్నట్లు ప్రకటించారు. డివిజన్ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.గత కొంతకాలంగా డివిజన్‌లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ డివిజన్ అభివృద్ధిని వేగవంతం చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 46వ డివిజన్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి, ఆశీర్వదించి సహకరించాలని బొల్లు రమేష్ కోరారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే నాయకుడిగా నిలబడేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన పలు పార్టీల నేతలు.. పత్రిక యాజమాన్యానికి, పత్రిక కోదాడ ఇంచార్జ్ కొలిచలం నరేష్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



## ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**నినాదం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**కల్వకుర్తి, జనవరి 19 (నినాదం)**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన వారధిగా నిలవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్లో నినాదం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగు స్తంభమైన పత్రిక రంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రతిపదంలో ప్రయాణిస్తుంది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమాకాంత్, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మగొని రవి గౌడ్,ఆరీఫ్, మాజీ కోఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, జనవరి 19 (నినాదం):**

గోదావరిఖనిలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నినాదం కొన్ని సంవత్సరాలుగా సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ.. సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తోందని, అసలైన, నిఖార్సయిన వార్తలతో రాణించడం అద్భుతమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన పంథాను కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచి పోయిందన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నినాదం గోదావరిఖని ఆర్సి మామిడి అశోక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి,నూనె కొమురయ్య, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి,నాయకులు గోపు ఐలయ్య యాదవ్, , పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి,కొంకటి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను అనంతగిరి మండలంలో పలు పార్టీల నేతలు సోమవారం ఆవిష్కరించారు. గత కొంతకాలంగా పత్రిక యాడ్స్ విభాగానికి సహాయ సహకారాలు అందిస్తూ పత్రిక ఔన్నత్యానికి నేతలు చాలా ద్రోహదపడుతున్నారు... పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాల సాధించాలని పత్రిక యాజమాన్యానికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**కోదాడ,జనవరి19(నినాదం):**

## నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షం

**కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**

నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నినాదం పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ నికార్సేన జర్నలిజంతో నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతున్న నినాదం పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి రిపోర్టులకు అభినందనలు తెలియజేశారు.

## సమస్యలపై నినాదం అక్షర పోరాటం

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి**

నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగించడం అభినందనీయం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు...అభాగ్యులను నినాదం పత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చి అక్షర రూపంలో వారికి బాసటగా నిలబడిందన్నారు.

## నూతన ఒరవడికి నాంది నినాదం

**బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్**

నూతన ఒరవడి సృష్టిస్తూ ,పాఠకులకు అర్థమయ్యే విధంగా వార్తలుఅందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న నినాదం పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను బొజ్జగూడెం తండా గ్రామంలో ఆయన ఆవిష్కరించారు.

















## అయ్యప్ప ఆశీస్సులు నినాదం పత్రిక పై ఎల్లప్పుడూ ఉండాలి

**హరిహర పుత్ర అయ్యప్ప ట్రస్ట్ దేవాలయ చైర్మన్ కొండపల్లి వాసు**

ప్రజల మన్ననలు పొందుతూన్న నినాదం దినపత్రిక పై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ఆకాంక్షించారు. నినాదం పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ట్రస్టు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. భవిష్యత్తులో పత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## వాస్తవాలను ప్రజలకు చేరవేసేదే నినాదం

**ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్,రఘు, వీరయ్య గౌడ్**

ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపించే గొంతుక నినాదం పత్రిక అని అనంతగిరి మండలం ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ సోషల్ మీడియా సభ్యులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు అన్నారు. నినాదం పత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.

## అనుక్షణం నినాదం ప్రజల పక్షం...

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్రి సంతోష్, గాదె రామారావు**

అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలుస్తుందని కాంగ్రెస్ యువ నాయకులు మర్రి సంతోష్, గాదె రామారావు లు అన్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో శనివారం నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ వారు ఆవిష్కరించారు.

## మంచి పత్రికను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు

**పాలవరం సర్పంచ్ నరేష్ గౌడ్**

నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మట్టపల్లి నరేష్ గౌడ్ అన్నారు. అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు... ఈ కార్యక్రమంలో అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## నిజాలు నిర్భయంగా రాయడంలో నినాదం ముందంజ...

**బిజెపి మండల అధ్యక్షులు సతీష్...**

నిజాలు నిర్భయంగా రాయడంలో నినాదం ముందుంటుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.. యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉన్నతాధికారం.. ఫలితం అంధకారం



**30 ఏళ్లు పబ్లిక్ సర్వీస్ లో ఉండే ఐఏఎస్ లు ఐదేళ్లు అధికారంలో ఉండే అమాత్యల ముందు ఎందుకు మోకరిల్లుతున్నారు ? సివిల్ సర్వెంట్లుగా విధుల్లో చేరి ఖద్దర్ ముందు ఎందుకు అనుచితంగా వ్యవహరిస్తున్నారు.? ప్రభుత్వాలతో కలిసి పనిచేయడానికి కాంప్రమైజ్ అవడానికి మధ్య తేడాను చెరిపేస్తున్నారు. పొలిటిషన్ల పల్లకి మోస్తూ ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేస్తున్నారు. పది ఏళ్ల కేసీఆర్ పరిపాలన పేరున్న కలెక్టర్లను అవినీతి రొంపిలోకి దించింది. పబ్లిక్ ఆఫీసర్లుగా పేరున్న స్మితా సబర్వాల్ లాంటి కలెక్టర్ల కు అవినీతి మరకలు అంటించారు. లక్షలాదిమంది విద్యావంతులను జల్లెడ పట్టి కలెక్టర్లను ఉత్పత్తి చేసే యూపీఎస్సీ ఉగ్గుపాలతో కాంప్రమైజ్ నేర్పి పంపిస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 2018, నుంచి 2024 వరకు వచ్చిన కలెక్టర్లు కూడా దిగజారుడుతనం ప్రదర్శించడం ఆందోళన కలిగించే అంశం.. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పనిచేస్తున్న ఐఏఎస్ లందరినీ ఒక ఘాటి న కట్టలేము. ఆటిట్యూడ్ ఉన్న కలెక్టర్లు మనసు చంపుకోలేక మంత్రులు పెట్టే ఆంక్షల కు జిల్లాల్లో ఫిట్ కాలేక పోతున్న నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 180మంది . కలెక్టర్లు పనిచేస్తున్నారు. కన్ఫర్డ్ కలెక్టర్ల అంశం పక్కన పెడితే.. గ్రూప్1 అధికారులు కూడ కాంప్రమైజ్ పద్ధతిలో పని చేయడం ప్రజా ప్రయోజనానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ఇందులో జగిత్యాల జిల్లా ఒకటి.**

**- జగిత్యాల ప్రతినిధి జనవరి 16 నినాదం**

- పట్టు తప్పిన జిల్లా ప్రభుత్వ శాఖలు
- పర్యవేక్షణ లేని మున్సిపాలిటీలు
- ఇష్టానుసారంగా కబ్జాలు. నిర్మాణాలు
- రెచ్చిపోతున్న ఇసుక మట్టి మాఫియా
- ఫలితం ఇవ్వని 16 నెలల కలెక్టర్ పాలన




2024 జూన్ 06న బాధ్యతలు చేపట్టిన స్థానిక కలెక్టర్ సైతం పైన తెలిపిన ఆరోపణలే ఎదుర్కొంటున్నారు. ఆయన16 నెలల పదవీకాలంలో జిల్లా ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారనే అభిప్రాయాలు ఉన్నాయి. జగిత్యాల వ్యవసాయ ఆధారిత జిల్లా రైతులు వ్యవసాయ కూలీలు నిత్యం అనేక సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. విధానపరమైన రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాకపోయినా చిన్నాచిత్తక సమస్యలు సైతం పట్టించుకోలేని దుస్థితి నెలకొంది. జిల్లా అధికార యంత్రాంగంపై పట్టు కోల్పోవడమే కాకుండా కనీసం ఆదేశాలు పాటించలేని పరిస్థితి నెలకొంది.. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో ఓ మాజీ కౌన్సిలర్ గడిచిన 10 నెలల్లో దాదాపు 20 నుంచి 60 వరకు సాధారణ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రాలు సమర్పించారు. వినతిపత్రంలో పొందుపరిచిన సమస్యలు కేవలం ఆదేశాలతో పరిష్కారం చూపే విధంగా ఉన్న పరిష్కారానికి నోచుకోలేదు. జిల్లా కేంద్రంలో ఉన్న గ్రేడ్ వన్ మున్సిపాలిటీ కి సంబంధించిన ఫుట్పాత్ కబ్జాలు, డిజిల్ కుంభకోణం, పారిశుద్ధ్య లోపం, విహారం చేస్తున్న గజ్జి కుక్కలు కనబడకుండా పోయిన మున్సిపల్ వాహనాల సమస్యల కు పరిష్కారం దొరకలేదు. . రైతు బజారు, మటన్ మార్కెట్, రైతులు రోడ్డు ఇరువైపులా కూరగాయలు అమ్ముకోవడం రైతు బజార్లో దళారులు ఇలాంటి మున్సిపల్ కమిషనర్ స్థాయి సమస్యల పై ఇచ్చిన వినతి పత్రం చెత్తబుట్టలోకి చేరింది. కుర్చీ వెనుక జాతీయ జెండా విశేషమైన అధికారాలు ఉండగా ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.? ఎవరితో కాంప్రమైజ్ అవుతున్నారు. ప్రజా ప్రయోజనాలను ఎందుకు గాలి వదిలేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి . కలెక్టర్ అంటే సుప్రీమ్ ఆఫ్ ద డిస్టిక్. సాయంత్రం పూట ఛాంబర్ కు వచ్చే పైరవీకారులకు ఆతిథ్యం ఎందుకు దొరుకుతుంది. తెల్ల కాగితం మీద ఫిర్యాదు రాసుకొని ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే సామాన్యుల సమస్యలు ఎందుకు చెత్త బుట్ట దాఖలవుతున్నాయి.ఇవి జిల్లా ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు? కలెక్టర్ అధికారాలను జిల్లా మంత్రి కట్టడి చేస్తున్నారా..? జిల్లాలోని ఓ ఫిరాయింపు ఎమ్మెల్యే సీఎంఓ కార్యాలయం నుంచి ఆదేశాలు ఇప్పిస్తూ కలెక్టర్ అధికారాలను కట్టడి చేస్తున్నారనే ప్రచారం ఉంది. ఐదేళ్లు పదవిలో ఉండే ప్రజా ప్రతినిధులకు వంత పాడితే 30 ఏళ్ల సర్వీస్ మీద ప్రభావం చూపుతుందనే విషయం తెలియకపోవడం అనేది ఉండదు. కనీసం కలెక్టరేట్ వర్గాలతో కలిసి పనిచేయరనే అపవాదు దే వన్ నుంచి ఉంది. నమస్కారానికి ప్రతి నమస్కారం పెట్టరనే ప్రధాన విమర్శ కూడా ఉంది. అనేక సందర్భాల్లో కలెక్టరేట్ వర్గాలే బహిరంగంగా చర్చించుకుంటున్నాయి.

### కత్తెర కాన్పులు.. నకిలీ వైద్యులు

జిల్లా వైద్యరంగం పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాసుపత్రులు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఆసుపత్రి వరాలు సమయపాలన పాటించడం లేదు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు మృగ్యమయ్యాయి. ప్రైవేట్ ఆస్పత్రులు నిరుపేద రోగుల నెత్తిమీద కరాల నృత్యం చేస్తున్నాయి. నకిలీ ఆసుపత్రులు, డాక్టర్లు జిల్లా కేంద్రంలో ఆసుపత్రులు తెరుస్తున్నారు. అనేక సందర్భాల్లో ఈ సమస్యలను పత్రికల ముఖంగా ఉతంకించిన వైద్యశాఖ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు గణనీయంగా తగ్గిపోయాయి. ప్రైవేట్ ఆస్పత్రులు కత్తెర కాన్పుల్లో మునిగి తేలుతున్నాయి. డయాగ్నస్ సెంటర్లు న్యూరో ఆస్పత్రులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. పర్యవేక్షణ పరిశీలన లేక నిరుపేదలకు నిత్య నరకం చూపిస్తున్నాయి.

### ప్రభుత్వ విద్యాసంస్థలపై పర్యవేక్షణ కరువు

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా? సాంఘిక సంక్షేమ హాస్టల్లో తరచూ ఫుడ్ పాయిజన్ కేసులు ఎందుకు నమోదు అయ్యాయి. సంఘటన జరిగినప్పుడు కంటి తుడుపు చర్యలె తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు పాము కాటు విద్యుత్ శాఖలు అనేక సంఘటన చోటుచేసుకున్నాయి. మెనూ పాటించడంలో వార్డెన్లు వాడుతున్న దొంగాటను అరికట్టలేకపోయారు. కనీసం నెలకు ఒక రోజైనా పర్యవేక్షణ చేస్తే నిరుపేద విద్యార్థులకు మేలు జరుగుతుందని. ఈ దిశగా గడిచిన 16 నెలల్లో ఒకటి రెండు సార్లు మినహాయిస్తే అటువైపు చూసిన దాఖలాలు లేవని సామాజికవేత్తలు చెప్తున్నారు.

### అవినీతిలో మునిగిన నీటిపారుదలశాఖ

నీటిపారుదల శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ శాఖ ఎప్పుడు గాఢ నిద్రలో ఉన్నట్టు నటిస్తుంది. జరుగుతున్న కబ్జాలు లత్కోరు పనులన్నింటిపై చేయి సాపుతుంది. సరి చేయాల్సిన బాధ్యత కలెక్టర్ దే. విశేషమైన అధికారం కాంప్రమైజ్ బాటలో నడుస్తుంది. జిల్లా చుట్టుపక్కల ఉన్న చెరువులు కుంటలు ఆక్రమణ గురయ్యాయి. ఎఫ్టిఎల్లో ఇండ్ల నిర్మాణం జరిగిన మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు ప్రసారమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ శాఖపై కలెక్టర్ గారికి ఎందుకింత ప్రేమను అర్థం కాని పరిస్థితి అనే విమర్శలు ఉన్నాయి.

### ఖనిజ సంపదలూటీ...

జిల్లా చుట్టుపక్కల గల గుట్టలు రాత్రికి రాత్రి మాయమవుతున్నాయి. అనుమతి లేని క్వారీలను అడ్డుకునే నాథుడు లేడు. ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. జగిత్యాల నియోజకవర్గం కు ప్రభుత్వం విడుదల చేసిన కోట్ల నిధుల తొ జరుగుతున్న పనులకు గుట్టల నుంచి అక్రమంగా మొరం తీసి బిల్లులు ఎమ్మెల్యే బినామీల జేబులు నింపుతున్నారు.

### మహిళా ఉద్యోగులకు సెక్సువల్ వేధింపులు... నాలుగు కేసులు నమోదు.

గడిచిన 16 నెలల్లో ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. బయటికి చెప్పుకోలేక కొంతమంది మహిళా ఉద్యోగులు లోపలే కుమిలిపోతున్నారు. భరించలేక బయటపడిన నాల్గు కేసుల్లో రెండు కేసులకు ఇప్పటివరకు పురోగతి లేదు. పెగడపల్లి తాసిల్దార్ ను సస్పెండ్ చేయగా, పౌరసరాపరాల శాఖలో అటెండర్ సస్పెండ్ అయ్యారు. పరిశ్రమ శాఖలో నమోదైన కేసు ఇప్పటికీ పురోగతి లేదు. జిల్లా మహిళా సంక్షేమ శాఖలో నమోదైన వేధింపుల కేసులో మహిళా ఉద్యోగి వీడియోస్ తో సాక్షాధారాలు కలెక్టర్ ముందు ఉంచిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. వేధింపులకు పాల్పడిన అధికారి గతంలో ఓ మంత్రి పీఏగా పనిచేయగా 2016లో జిల్లాకు వచ్చి ఇక్కడే తిష్ట వేశారు. ఈయనకు బదిలీ లేదు ఎమ్మెల్యే నమ్మిన బంటుగా ఎంతటి దుర్మార్గానికైనా పాల్పడడానికి ఎల్లవేళలా నిబద్ధుడై ఉంటాడని మంచి పేరుంది. ఈయనకు అదనంగా ఇతర శాఖల ఇన్చార్జిగా బాధ్యతలు కట్టబెట్టడం గమనార్హం.

### డబుల్ పంపిణీలో అడ్డగోలు అవినీతి....



చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు అప్పటి ఎంపీ కవిత కెసిఆర్ తో కొట్లాడు జీవన్ రెడ్డి రాజకీయ పర్వత్తిని తగ్గించడం కోసం 2వేల 4 వందల ఇండ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న సంజయ్ కుమార్ 4000 డబుల్ ఇండ్ల పంపిణీ లో తీవ్రమైన అవకతవకలకు పాల్పడినట్లు అనేక సందర్భాల్లో రుజువైంది. అధికారులు ఎమ్మెల్యే అనుచరులు కలిసి దాదాపు నిరుపేదల వద్ద రూ కోటి రూపాయలు మూటగట్టినట్లు అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. పూర్తిస్థాయిలో విచారణ జరగకుండా ఫైల్ పక్కన పడేశారు.

జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎమ్మెల్యే కరప్షన్ అధికారులతో నింపేశారు. ప్రభుత్వ శాఖాధిపతుల్లో కొందరు దాదాపు 15 ఏళ్లుగా బదిలీ లేకుండా ఎమ్మెల్యేని మేనేజ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు కూడా పాటించని స్థాయికి ఎదిగారు. పొలిటికల్ అండ చూసుకొని కిందిస్థాయి మహిళా అధికారులను వేధించడంలో కూడా పురోగతి సాధించారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ అత్యంత అవినీతిమయమైన రెవెన్యూ శాఖ లో కొందరు తాసిల్దారులు బహిరంగంగా చేతులు చావడం ఆందోళన కలిగించే అంశం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అధికార యంత్రాంగాన్ని నియంత్రించడంలో ముందున్నారు. అలాగే చెప్పినట్టు వినని అధికారులకు అల్టిమేట్ జారీ చేసి తమ దారికి తెచ్చుకున్న సంఘటనలు అనేక ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది అధికారులు ప్రజల కోసం పనిచేయలేక ఎమ్మెల్యే ఉచ్చులో ఇరుక్కుని నలిగిపోతున్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పొలిటిషన్ల మధ్య ఎంతమంది కలెక్టర్ లు వచ్చిన ఇలాంటి ఫలితాలు వస్తాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మదమెక్కిన రాజకీయ వ్యవస్థ అధికార యంత్రాంగాన్ని న్యాయస్థానాలను తప్పుతోవ పట్టిస్తున్నాయి. పొలిటిషన్లు అందిన కాడికి దోచుకునే ప్రయత్నంలో బ్యూరోక్రాట్స్ ను కంట్రోల్ చేస్తున్నారు. ప్రజల కోసం పని చేయలేక ఐఏఎస్ లు రాజకీయ ఉచ్చులో ఇరుక్కుని నలుగుతున్నారు.

### పైసలిస్తేనే ఫైలు ముదుతున్నరు..!

**జనగణ గంగాధర్**

తాసిల్దార్ కార్యాలయాల్లో పైసలు ఇస్తేనే ఫైలు మూదుతున్నారు. ఆర్ ఐ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు ప్రతి చిన్న పనికి పైసలు అడుగుతున్నారు. కులం ఆదాయం సర్టిఫికెట్ల కూడా చేయి సాపుతున్నారు. భయం లేదు బాధ్యత లేదు విచ్చలవిడి అయిపోయింది.

### పబ్లిక్ సమస్యలు పక్కన పడేస్తే ఎలా..?

**తాటిపర్తి జీవన్ రెడ్డి.. మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు**

ఫెవరిసం చేస్తే చేసుకోండి.. కానీ పబ్లిక్ సమస్యలు పట్టించుకోవాలి. చిన్న చిన్న సమస్యలు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. రోడ్డుకు అడ్డంగా ఇల్లు కడితే పట్టించుకోకపోతే ఎలా. మున్సిపాలిటీలో జరగని అక్రమం లేదు.. అడ్డుకునే అధికారి లేడు. కలెక్టర్కు చెప్పినా ప్రయోజనం లేదు. పొలిటికల్ టూరిజం వల్ల సర్వీస్ కు మచ్చ తెచ్చుకోవడం విచారకరం. పబ్లిక్ సర్వెంట్లుగా విధుల్లో చేరి ప్రజలకు మేలు చేయకపోతే సహించేది లేదు.



### వినతిపత్రం ఇస్తే చెత్త బుట్ట దాఖలే..!

**మాజీ కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ**

కలెక్టర్ గారికి దాదాపు 60 నుంచి 70 వినతి పత్రాలు ఇచ్చాను. ఏ ఒక్క సమస్యకు పరిష్కారం ఇవ్వలేదు. పట్టణంలోని రైతు బజార్ దళారులతో నిండిపోయింది. రైతులు రోడ్డు మీద కూరగాయలు అమ్ముకుంటున్నారు. కమిషనర్ స్థాయి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదు. మున్సిపాలిటీలో చెత్త మోసే వాహనాలు ఎత్తుకెళ్లారు. వీటిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోలే. డీజిల్ వినియోగంలో అడ్డగోలు దోపిడీ జరుగుతుంది ఫిర్యాదు చేసిన విచారణ లేదు. వార్డుల్లో తాగునీటి పైపులు లీకై నీరు కలుషితం అవుతుంది. కలెక్టర్ కమిషనర్ ఎవరు పట్టించుకోరు.. ఇదంతా నిర్లక్ష్యం కాదా?



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787